ఆంధ్రభూమి వినోదవ్యాసావళి

ఆదివారం 24-11-1963

(గతవారం తరువాయి)

సీరియల్ నవల:

రంగపతి

కౌశికమానవు చీకటి రాత్రిలో చీకటి రేకుల చిక్కుల విడదీస్తూ భగీరథమూర్తి పాసాదంమీద పెద్ద లాంతరు నిద్దంపు వెన్నెల ముద్దవలె సౌవర్ణరజత కాంతుల్ని వెలి గక్కుతుంది. చంద్రికా వన్నెల శ్వేత రోచిస్సులు భగీరథమూర్తి మేడ వందిరిమీద ఎర్రని, పచ్చని, తెల్లని పువ్వులతో రేవు విరియబోయే లేలేత మొగ్గలపై బడి ఆకు జొంపాలదాటుగా మేడ మెట్ల పైమండి క్రిందకు జారి అచ్చటచ్చటా బంగారు కుదుళు కట్టుతున్నై. రసలోలుపళృంగాలు తీవె తీవెమీ కదిపి కనుగొనల్తో చూచి రివ్వున పైకి ఎగిరి ఇష్టభోగ్యాలు అనుభవించే పుష్పరస పాతికలు ఏమూలన ఉన్నాయా అని చిచికిత్సానంకులనృత్యగానాలు చేస్తున్నై. ఊళ్లో గృహదీపాలు తమ ప్రకాశాల్లోని గృహాభాగాలవరకు వెలుగుచిమ్మి శేష భాగాన్ని అంధకారంలో మునిగిపోజేసినై అకాశపుతారకల్లా మిణుకుమిణుకుమని అరుగులమీద, గూటిదిమ్మలమీద స్తంభాలమీద వెలిగి వెలిగి అంతంతలో గృహరమణులకు కరదీపికలవుతున్నై. ఒక చేలాంతరు గడ్డివాముదగ్గరకుపోయి నలుమూలలా ప్రదక్షిణలుచేసి వచ్చింది వేరొక చేలాంతరు పిండిన పాలు పిండి పట్టు క్షీరకలాలు నురుగులుగా బయటి పొర్లిపోగా పాలబిందువులతో తళతళ మెరిసిపోయే పొదుగుకోసం పరుగెత్తుకు వచ్చే బొట్టెడూడకు పాలధార చూపించి వచ్చింది. కొన్ని లాంతర్లు చిన్ని చిన్ని చేబదుళ్ళకై వచ్చి దీర్ఘనలావ గోష్ఠులు పోతోతున్న ప్రక్కయింటి గేస్తురాండ్రకు త్రోవలు చూపించి వచ్చినై. ఉరంగా గ్రుడ్డి దీపాలతో గుడ్డి వెన్నెలలు కాస్తుంటే భగీరథమూర్తి ప్రవారీగోడమధ్య గుండ్రని కాచగోళంతో ఉన్న పెద్ద లైటు అకాల శరత్కాల చంద్రికా వలయాలను సృష్టించుతుంది. కిటికీల వందులనుండి ప్రసరించే వెలుగు రేఖలు మధ్యాహ్న సూర్యకిరణాలవలె విధుల మీదపడి అచ్చటి ప్రతిబింబాలతో ప్రత్యామ్నాయ గవాక్షాలను పాదుకొల్పుతున్నై. తెల్లనిమేడలో తెల్లని కాంతితో తెల్లని శరీరంతో లోపల కదులుతున్న భగీరథమూర్తి వలకల వంజరంలో ఉన్న తెల్లకుందేలు పిల్లవలెఉన్నాడు అప్పుడే కళాధరుణ్ణి పెంట పెట్టుకొని సుభద్రమ్మ మేడ మెట్లెక్కింది. అన్నతో ఇంతవరకు సాలాం విషయంలో సంప్రదించనేలేదు ఈ చిన్న విషయాలకు అన్నను విసిగించ వవసరం లేదనుకుంది.

భగీరథమూర్తికి దొడ్లో బంధువులందరూ ఒకఎత్తు. సుభద్రమ్మ ఒకఎత్తు తన సొంత చెల్లెండ్రకంటేఎక్కువ చనువిచ్చి మాటాడుతాడు. తోడి అక్కచెల్లెండ్రకు కూడా భగీరథమూర్తి దగ్గరకు వెళ్ళి మాట్లాడడానికి పిరికి దోస్తుంది కాని సుభద్రమ్మకు ఆయనముందు వంకోచంలేదు. బంగారు బొమ్మలా చిన్నప్పటినుండి దొడ్లో ఎందరి మనస్సుల్నో చూరగొన్నట్లుభగీరథమూర్తి హృదయాన్నికూడా ఆమె చూరగొన్నది. ఇప్పుడు సుభద్రమ్మకు ఒక కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. తాను చంకనెత్తుకుని ఆడించిన సుభద్ర యెంతలో యెంత అయింది. బాల్యంలో కౌమారంలో యౌవనందాటి ప్రస్తుతం మగనితో పోరాటం చేస్తున్న ఈ మధ్య వయస్సులోసుభద్రఎంతమారిపోయింది! భగీరథమూర్తి సుభద్ర వయస్సుదశలతోపాటు, ఆమె అనుభవించుతున్న కౌటుంబిక దశలను తోడించి చూస్తున్నాడు. బాల్యంలో ఆమెమాట బహు సుకుమారంగా ఉండేది ఇప్పుడు ఆమె నుండి వెలువడుతున్న ప్రతిమాటా ఎవరినో కసితో ఈసడించుకొని కొట్టుతున్నట్లుంటుంది. లేక తన ఎట్టఎదుట నిలుచుండి దురుసుగా మాట్లాడుతున్నదానికి ఎలా సమాధానం చెప్పాలో లోలోన మనస పడుతున్నట్లుంటుంది. మొదటినుండి ఆమె పంత పట్టుదల గలిగిన మనిషి బాల్యంలో ఆమె పతంతియని కినుకలా చూచే వాళ్ళకు ఎంతో ఆనందం ఇచ్చేది ఇప్పుడామెలోని పంతం ఆమెనే విసుగిచుతుంది ఆమె నిరంతరం లోలోన ఎవరితోనో యుద్ధంచేసే సైనికురాలులా తయారయింది బాల్యంలోని తిగెన్నియ ఒంపుసొంపులు ఇప్పుడు జటిలశాఖా బంధనాలు అయినై. తనపిల్లల్ని ఎలా రక్షించుకోవాలి, తన గూటిని ఎలా కాపాడుకోవాలి. తనమీద పడుతున్న చిలిపిగాలుల్ని ఎలా పారద్రోలుకోవాలి అని అలవిచేఆడు పక్షివలె బారుగా ముక్కునూ రెక్కలూ చాచి మునిగాళ్ళమీద నిలబడి వుంటుంది తుపానులతో పోరాడటానికి ఆ పక్షి ఎప్పుడూ సిద్ధమే. కాని ఆ తుపానులు బయటనుండి రావు గూటిలోనే పుట్టి గూటిని కలచివేస్తుంటవి ఎదిని దుర్గొనడంఎలా! చక్రవాత. లా దిశాశూన్య గా తిరిగే మురారిని ఒక కేంద్రంలోపికి తీసుకురావడం ఎలా! అతను భర్తవలె మెలగుతుంటే తామా భార్యవలె మెలగవచ్చు అతడు భర్తా! కాదు. వరాయివాడా! కాదు. నిర్లక్ష్యపుడా! కాదు. నిర్దాక్షిణ్యుడా! కాదు. పెద్దమనిషా! కాదు, చపలుడా! కాదు, మరియేమిటి? ఏమీకాదు. మురారిలో ఎన్నిరూపాలు ఉన్నాయో అన్నిరూపాల్లోనూ తనను సామ జస్వదరచుకోవడం ఎలా! ఈ సంఘర్షణలో ఆమె రానురాను నిరవధి, తెగువరి, వ్యవహారవ తురాలు పోదర్శిని, ముఖ్యంగా నతల్లి యింది దూడు సుభద్రలో భార్యారూపం లేదు. ఇప్పుడు ఒక్కటే ఉంది. తన బిడ్డల తల్లిరూపర్తను రక్షించ గల్గుతుంది. కొరకు పిల్లలకు సంరక్షకుడు గావలె మురారి కానీ ఒక్క పిల్లవాడిలాఅయి భార్య సంరక్షకత్వంలోకి వచ్చాడు వచ్చికూడా ఆ మె సంరక్షకత్వాన్ని అంగీకరించడు. నిత్యం పోరాడుతూ ఉంటాడు. అందువల్ల ఆమెలోఉన్న భార్యాత్వం కాలపరిణామంలో ముందే చెలిపోయింది. భగీరథమూర్తి కిప్పుడు సుభద్రమ్మ కొన్ని సమస్యలతో నిండిన గడ్డ నెత్తికెత్తుకున్న బానిలా కనిపించింది భర్త అనురాగంలో పాలు పంచుకోలేని స్త్రీ కావడంవల్ల జాబిలు ఆమె అనురాగబంధనాలు, బంధువులపై ప్రత్యామ్నాయాలమీద జాగా అల్లుకుని పోయినై. భగీరథమూర్తికి ఆమె అతి మిక్కుటమైనచెల్లెలు అతనికిగతదినాలు జ్ఞాపకం వచ్చినై.

సుభద్రమ్మ ఆరుసెలవిపిల్ల ఉయ్యాల తొట్టెలో పరుండబెట్టి రంగపతి మహాదేవమ్మలు ఎక్కడికో వెళ్ళారు. పసిపిల్ల లేచి గుక్కలుపెట్టి ఏడుస్తుంది, భగీరథమూర్తి వెళ్ళి ఉయ్యలతొట్టెలో ఏడుస్తున్న పిల్లనుతెచ్చి తనతల్లితో పాలు ఇప్పించి ఏడ్పు మాన్పించాడు భగీరథమూర్తి దీపావళిపండుగకు కాకరపువ్వొత్తులు తెచ్చి సుభద్ర వెలిగిస్తుంటే చూచి ఆనందించేవాడు. తాను అభ్యంజనస్నానం చేస్తుంటే సమయానికి ఎక్కణ్ణుంచో రెక్కలు గట్టుకువచ్చి అన్న చేవిలో ఆముదంపేసి తలంటి నలుగుపెట్టి స్నానంచేయించి వెళ్ళేది. పెళ్లిరోజున అన్నకు బుగ్గనచుక్క తానే పెట్టింది. పదివెమీద ఇన్నిపాటలు బయాంచి ఆడపిల్లవాళ్ళను తల ఎత్తకుండా చేసింది సుభద్రమ్మ అందానికి పాటకూడా ఒక అందం. భగవంతుడిచేతిలో సమతోజ్జ్వలగా చేయబడి మానవునిచేతిలో వికృతీకరింపబడిన బొమ్మ సుభద్రమ్మ.

భగీరదమూర్తి, సుభద్రమ్మ వంక చూచి ఆమె చీరకెరగున చుట్టుకుంటున్న కళాధరుని చెవ మొగముంచి "పిడి పాలిక నీలాగేఉంది సుభద్రా! గుణం తండ్రిదికాదు కదా!" అన్నాడు.

"గుణంలో పిడే నాకుకొంచెం దగ్గరలో ఉన్నాడు అన్నయ్యా అందుకనే పిడుగు ఆయనకు కోపం" అన్నది సుభద్రమ్మ.

"జులపాలు పెంచుతున్నాడు కవికాదలచుకున్నాడాయేం?"

"పిడిపేరు కళాధరుడు. ఏమిరా కవి అవుతావురా, చెప్పు మామయ్యకు"అని సుభద్రమ్మ కళాధరుడి జులపాలు వెనక్కు దిద్దింది.

"పిల్లలు మంచివాళ్ళే. కాని ఆతిక్కస్వామి పిళ్ళను ఏమిచెస్తాడో అన్నట్టు మరచాను, మీరు ఆదేశంనుంచి వచ్చి వెస్తారటగా.

సంభాషణ పొడిగించాడు భగీరదమూర్తి "అవును నేను అక్కడ ఏకాకినై పోయాను. మీ అందరిమధ్యా ఉండటం తప్ప నాకిప్పుడు వేరుగత్య-తరం లేదన్నయ్యా".

"మీరు ఇక్కడికి వస్తున్నారని తెలిసి చాల సంతోషించాను. ఆయన స్థితి మెరుగువడితే బాగుండును "

"మిమ్మల్ని చూచి బాగువడకారనే నా నమ్మకం తాను మారకపోయినా ప్రొద్దస్తమాను ఆయనతో పెనుగులాడుతూ ఉండటం వాకు కొంత తగ్గిపోతుంది "

"మీరు ఒకవేళ ఇక్కడకువస్తే ఆయన నిన్ను ఇష్టంవచ్చినట్టు సాధించడానికి వీలుండదుగదా. మరి ఇక్కడకు రావడానికి ఎలా ఒప్పుకున్నాడు?"

"అసలు ఒకర్ని సాధించడమంటే ఆయనకేమీ తెలియదు ప్రేమి చేమూ తెలియదు ప్రతి పనీ ఎవరో చేయించుతున్నారన్నట్టు చేస్తుంటారు. కొన్ని రోజు స్నేహితులవల్ల కూడా రెచ్చిపోతుంటారు "

"మరి అలాంటి స్నేహితుల వదులుకోవాలన్నా కష్టమేగదా !"

"ఆయన స్నేహితులు మాత్రం ఏమున్నాయి అయనడబ్బుతిని స్నేహితులు చేస్తూఉంటారు. డబ్బుకు ఇక్కడ స్నేహితులు దొరకక పోవుగదా !"

"ఎప్పుడూ వాతో మాట్లాడలేదు. చాలావిద్యలు వడికువని విన్నాను "

"ఆ విద్యలే ఆయన్ను అయోమయం చేసినై."

"నేను ఎన్నోసార్లు మాట్లాడాలని ప్రయత్నం చేశాను. కాని ఆయన నాకు అవకాశమే ఇవ్వలేదు "

"ఆ మనిషే అంత "

భగీరదమూర్తి తెలుసు అతను ఒక సుభద్రమ్మకి కాదు అందరికీ చిక్కేనని మురారి సుభద్రమ్మలకుచెడిన కుటుంబ సంఘర్షణకు సుభద్రమ్మ కాదుగదా! మురారి బాధ్యుడా? అంటే ఎక్కువ భాగం మురారి అనే చెప్పవలసివస్తుంది విచ్ఛిన్నవ్యక్తిత్వం గల మనిషి మురారి. భగీరథమూర్తి క్షణం ఆగి అన్నాడు.

"ఆయనకు తన ఊళ్లోఅయినా గౌరవ ముందా?"

"ఆయనకు పరిచయస్థులే ఉండి ఉండి కొద్దిగ్రహారవుతుంటారు, ఆయన ఊరులో ఆయన ఎప్పుడూ విదేశస్థుడే ఆ ఊళ్లో ఆయనకంటే ఆయన భవంతికే ఎక్కువ గౌరవముంది" "కొనుమరి, గౌరవముండాలి అంటే నిలబడఉండాలి వాళ్ళ భవంతిలో మరి ఆయనకంటే ఎక్కువ నిలకడ ఉండి ఉంటుంది.

"మనిషిలో చెడు ఎక్కువాలు ఏమీ లేవనుకుంటాను" ఈమాటకు సుభద్రమ్మ ఏమీ సమాధానం చెప్పలేదు. చెడు గుణాలుఉన్నా మనిషికి ఒక ఇనికి ఉంటుంది మంచిగుణాలు ఉంటే మంచి ఇనికి ఉండవచ్చు కాని అసలు ఏగుణాలు లేని మనిషికి లోకం ఏ గుణం తక్కువ అని లెక్క వేసుకుంటుంది. ఆకాశం మీద కారు మబ్బులుండాలి లేక పండు వెన్నెలలు కాయాలి ఏమీలేని గగనాన్ని సూన్యంఅన్నారు. అలాంటి విస్తారమైన గగనం తన ఒంటిమీద ఎన్నో చుక్కలు చంద్రశాంతులు, సూర్యరశ్ములు, ఇంద్రధనుస్సులూ, నిండు జలధరాలు ఇంకా ఎన్నింటినో వెలిగించుకుంటూ కూడా చివరకు నిర్విశేషమై కూర్చుంటుంది ఇవన్నీ లేని ఆకాశాన్ని ఎవరూ ప్రేలెత్తి చూపించరు.

నాలుగు కోణాలనుంచి అతనివ్యక్తిత్వాన్ని ఫోటో తీసుకుంటున్న మనశ్శాస్త్రవు ఫోటో గ్రాఫరులా భగీరథమూర్తి తడవతడవకూ ప్రశ్నలరశాన్ని మారుస్తున్నాడు.

"పిల్లలైనా బాగా చూచుకుంటాడా?"

"ఆయన పిల్లలకంటే ఆయన పెంచే గొర్రెపోచేట్లు ఎక్కువ చిరుతిండి తింటాయి. ఆయన కోడివుంజు కాళీ కాగుతింది "

"ఆయనకు ఏదేవుడు ఇష్ట."

"హనుమంతుడు ఇష్టం"

"ఇంకా ఎవరు ఇష్టం"

"కుమారస్వామి"

"ఎందుకని?"

"కారణజన్ముడట"

"హనుమంతుడు?"

"హనుమంతుని శరీరమంటే ఆయనకు మహాఇష్టం. ఆయనది వ్యాయామం చేసిన శరీరమట, రోజూ హనుమతుడు ఆహారం ఏమీ తీసుకుంటూ ఉండేవాడోనని నిత్యం ఆలోచించుతూంటారు "

"మీ యాయన కుస్తీలు పడుతుంటాడా?"

"ఆయన పట్టరు కుస్తీలలో ఉన్న ఎన్నో మెలకు వలు ఆయనకు తెలుసు "

భగీరథమూర్తి తలవంచి ఆలోచిస్తున్నాడు. తాను అడను వెళ్ళేటప్పుడు బొంబాయిలో ఒక ఇలాంటి మనిషికని పించాడు మళ్ళీకళాధరుడు వంకచూచి అన్నాడు.

"పిళ్ళకు చదువులు చెప్పించే గొడవ ఏమైనా ఆలోచించుతాడా?"

"ఏమీలేదు ఒకజ్యోతిష్కుడుపిళ్ళకు జాతకాలు చూచాడు."

"జ్యోతిష్యమంటే నమ్మక ముందన్న మాట."

"ఆ....ఉంది ఆ జ్యోతిష్కుడు జాతకంలో పెద్దవాడు ఒక ఉద్యోగి అవుతాడనీ, కళాధరుడు గొప్ప విద్వాంసుడు అవుతాడనీ, పెద్దమ్మాయి ఉన్నవాళ్ళ కుటుంబంలోకి వెళుతుందనీ చెప్పాడు. ఇకపోతే అప్పటినుంచీ వాళ్ళకు చదువులు మాన్పించాడు."

"జ్యోతిష్యమంటే అభిమానమే నన్నయ్యా? ఆ పడితుడంటే ఒళ్ళు మంట "

ఈ మాటకు భగీరథమూర్తి పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్వాడు మళ్ళీ గంభీరంగా అన్నాడు "ఇటువంటి మనిషితో అమ్మాయి! మాకు కాలక్షేపంగానే ఉంటుంది కాని నీకుమాత్రం చాలా బాధ ఇదంతా నీవు ఎలా భరించగలుగుతున్నావో "

"చేనివ్వటికి 15 సంవత్సరాలనుంచీ కాపురం చేస్తున్నాను అక్కయ్యా ఇతకాలం ఎలా చేశానో నాకే తెలియదు. అంతా ఆయన ఇష్టం మీదుగానే వెళ్ళిపోయింది. ఇలాగే ఇంకొంతకాలం పోనిస్తే చివరకు పిల్లలూ, పెళేమిగులు తాము ఎంతవరకు నేను ఆయన్ను వ్యతిరేకించలేదు

కాని ఇప్పుడు వ్యతిరేకించకతప్పడం లేదు కళాధరుడి పేరు పెట్టేవిషయంలో ఇలాగే పేచివస్తే స్వతంత్రించి పేరు పేరే పేరు పెట్టాను అన్నయ్యా."

భగీరథమూర్తి, సుభద్రిలో వయస్సుతోపాటు పెరుగుచున్న 'నేను'అన్న తత్వానికి లోలోన నవ్వుకున్నాడు. ఇంతలో రంగపతి భోజనం వేళయింది రమ్మంటూ సుభద్రమ్మను పిలిచాడు రంగపతి భోజనం పెట్టించుకోవడంలో ఒక అలవాటుఉంది. ఎవరు తన ఇంటికి కొత్తగా వస్తారో వాళ్ళన్నంతవరకు వాళ్ళతోనే భోజనంపెట్టించుకుంటాడు. ఇప్పుడు ఏవేళకైనా సుభద్రిమ్మ వచ్చే భోజనంపెట్టాలి, సుభద్రమ్మ కళాధరుణ్ణి దగ్గరకు తీసుకుంది. మెట్లు దిగుతున్న సుభద్రిమ్మను అపి భగీరథమూర్తి అన్నాడు.

"అక్కడ పొలాలు జేరాలు పెట్టి వల్పాగదా."

"పెట్టే వల్పాము."

"ఎప్పుడు వెళుతున్నారు."

'ఎల్లుండి వెళుతున్నాము అన్నయ్యా!'

"ఆ పనంతా అవజేసుకువచ్చేటప్పటికి రెండుమాసాలన్నా పడుతుంది "

"మాఘ పూర్ణిమకు వద్దామనుకుంటున్నాము."

"సరే మంచిది వెళ్ళిరాఅమ్మా"

కళాధరుడూ సుభద్రిమ్మా మెట్లు దిగారు. అదే లైటు, అదే కాంతి. పారిజాత పుష్పాలు సననన్నని పాసనలను నాసికాపుటాల్లోకి పంపి మనస్సును మత్తెక్కించజేస్తున్నాయి పంచమి చంద్రుని వెన్నల ప్రకాశాలు గోడకు కీనీడ చేసుకుని ఏటవాలుగా క్రీగంటి చూపు లోలకబొస్తున్నది లైటుకాంతి వేడిగానూ, చంద్రుని కాంతి చల్లగాను ఉండికాబోలు ఆ వందిరిక్రింద తిరిగే వాళ్ళ హృదయాలుకూడా చల్లందనమూ. కవోష్ణతలతో ముప్పిరిగొని ఉన్నాయి తల్లి శ్రీనివాసమ్మ వయిట పెరగున వెన్నంటి తిరుగుచూ జూలీపూల మొక్కల సందుల్లోనుంచి ఆకుజొంపాలను తోసి తోసి రేవు విరియబోయే పూమొగ్గల్ను లెక్కించుతుంది. కళాధరుడు చివ మెట్టుకూడా దిగాడు. జూలీ కళాధరుణ్ణి ఆశ్చర్యంగా చూస్తూ నిలబడ్డది. అతని చెక్కిళ్ళమీద ఎర్రనికాంతిని వెన్నెల కాంతి పనిడిరంగును మార్చివేసింది అతని జులపాలు తుమ్మెద రెక్కలవలెతేలియాడుతూ జూలీ కన్నులతుమ్మెదలతోఎకపక్కెముచేస్తూ ఉన్నట్లున్నాయి శ్రీనివాసమ్మ "ఏమి చేయింతగా చూస్తున్నావు, మీ అత్తయ్య కొడుకు కళాధరుడే" అన్నది. ఈమాట శ్రీనివాసమ్మ పెదవుల్నుండి జాటిందో లేదో "హల్లో మెడియర్ కళాధర్" అంటూ జూలీ అమాంతంగావెళ్ళి తన నన్నని పెదవితో అతని చెక్కిళ్లు గట్టిగా నొక్కింది. సుభద్రమ్మకు కొంచెం సిగ్గు వేసి తల వంచుకుంది. శ్రీనివాసమ్మకు ఏమనడానికీ పాలుపోక "చూడు వదినా! పిల్లలకు ఇప్పటినుండే ఇంగ్లీషువాళ్ళ అలవాటాలు నేర్పుతున్నారు మీ అన్న

(మిగతా 4వ పేజీలో)

నీలినీడలు

కథానిక

అప్పటికినాలుగుసెలలనుంచిప్రతిరోజూ చూస్తేనే వున్నాను నేనామెను. అదే రోడ్డు వెంట ఆఫీసుకు వెళ్ళటం అలవాటయింది నాకు. ఆ నందు మలుపు తిరగ్గానే నాకు కనిపించే మొదటి దృశ్యం- ఎడమ చేతిలో పుస్తకాలు, కుడిచేతిలో గొడుగుతో ఆమె యింట్లోనుంచి రావటం. రోడ్డుకు వొకవైపు నేను, మరొకవైపు ఆమె నడుస్తూ హాస్పటల్ సెంటర్ చేరుకోనేవాళ్లం. ఇక్కడ మా దారులు వేరయ్యేవి. నేను హాస్పటల్ కాంపౌండులోకి ప్రవేశించేవాణ్ణి, ఆమె హాస్పటల్ దాటి అదే రోడ్డు వెంట వెళ్ళిపోయేది.

ఆ రోజు—

మామూలుగా మేమిద్దరం ఆ రోడ్డు వెంట వెళ్తున్నాం. మధ్యలో ట్యుటోరియల్ కాలేజీ ముందు విద్యార్థులు గుంపుగా చేరటంతో ఆమె రోడ్డు కుయీవైపుకు రావలసి వచ్చింది.

"వంతులమ్మ గారికి దారివ్వండిరా"

"దారులు చేసుకు పోవటం అవిడకు చేతనవును లేరా"

"పాపం, ప్రోషితభర్తృకను అలా అనకండిరా"

"ఛా" అదేంమాటరా, ఆ విడే మొగుణ్ణి వదిలేసిందట"—

విద్యార్థుల నవ్వులకు అసహ్యపడి ఆమె వైపు చూశాను. తలవంచుకుని నడుస్తున్నదామె ఆమె మళ్ళీ ఆవలి వైపుకు వెళ్ళటంతో నేనామెను మరోసారి పరికించి చూశాను.

ఆమె కళ్లలో నిలిచిన నీళ్ళు చూసి గతుక్కుమన్నాను! కుడి చేతిలోని గొడుగును ఎడమ చేతిలోకి మార్చుకుని, పమిటతో కళ్ళు తుడుచుకుంది.

మనస్సులోఏదో కెలికినట్లయిందివాకు. భావి భారత పౌరుల సంస్కారం అలా వుంది! వాళ్ళ మాటలకు ఆమె మనస్సెంత బాధపడిందో ననిపించింది. ఏవేవో ఆలోచనలతో అప్రయత్నంగా ఆఫీసుకు చేరుకున్నాను.

ఆమెను గురించిన వివరాలు తెలుసుకోవాలనిపించింది. కొంతమంది మీద మనకు తెలికుండానే మంచో, చెడో ఏదో ఒక భావం కలగటం సహజం. అలాగే ఆమెను చూడగానే ఏదో ఆర్ద్రత పర్వుడింది నా హృదయంలో. ఇంటికొచ్చి మా నిర్మల నడిగాను. "పై వీధిలో వుండే టీచర్ తెలుసా" తద్వారా శారదను గురించిన వివరాలు అని.

"ఎవరూ మా శారదగారేనా? ఆవిణ్ణి గురించి ఒక్క మాటలో చెప్పాలంటే"దివోన్లీ ఎక్సలెంట్ టీచర్ యిన్ అవర్ స్కూల్" అంది, పదవ తరగతి ఇంగ్లీషంతా వెలగబెడుతూ.

"మీకూ వస్తుందాయేం"

"ఆ ఇంగ్లీషుకు, మేథ్స్‌కూ అవిడే నిజంగాలవన్నయ్యా. అల్ల అవిడలెక్కలు చెప్పుతుంటేఎక్కాలురానివాళ్లకైనా పెద్ద పెద్ద ప్రాబ్లమ్స్ అర్థమౌతాయంటే నమ్ము. ఇంగ్లీష్ పొయిట్రీ చెప్పిందంటే అబ్బబ్బ ఎంతబాగా చెపుందో! నే చెప్పలేను"

నిర్మలను పరైనా పలుకరిస్తేచాలు రోజులకొద్దీ మాట్లాడుతుంది.

"చాలుచాలు అవిడ టీచింగును గురించిదాదు నేనడిగేది" అని నేను విసుక్కోవటం, "టీచర్ గారి టీచింగును గురించి కాక వాకింకేం తెలుసయ్" అంటూ మూతి వదమూడువంకర్లుతిప్పి నిర్మల విసురుగా వెళ్లటం వెంటవెంటనే జరిగిపోయినై.

"నిజమే, శారద వ్యక్తిగత విషయాలేలా తెలుసయ్, నిర్మలకు?" అనిపించి అప్పటికి సరిపెట్టుకున్నాను.

కాలం మార్పు తెందుతున్నదిగాని, దిన చర్య మారటంలేదు మరో రెండు

మూర్తీజీ

నెలలు గడిచినై. నిర్మల ప్రోగ్రెస్ కార్డు తీసికొచ్చింది సంతకం కోసం మార్కులు చూశాను. సబ్జక్టులోనూ ఏ ఫెయిలూ లేదు.

"ఏమిచేయిది? ఆ శారదగార్ని అలా పొగిడితివి. ఇంగ్లీషులో ముప్పైఆరా? తెక్కల్లో నలభైరెండా?"

నిర్మల బెరుకుగా చూసింది ఏమీ చెప్పలేక.

"ఎం లాభంలేదు. ఇలాగైతే ఎందుకూ పనికిరావు. పైగా మెడిసిన్ చదువుతానని కలిపేడలుకదుతుంటివే" అన్నాను విసిరి.

"రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత చేరిందాయె అందుకని పాఠాల్లో వెనకపడిందేమో, ఈ సారివస్తయ్ లేరా" అంటూ అందుకుంది అమ్మ. అమ్మ ఎప్పుడూ నిర్మల పార్టియే.

"పరేఅదీ చూస్తాంగా" అంటు సంతకంచేసి యిచ్చేశాను కార్డు

నిర్మలకు ట్యూషన్ చెప్పిస్తే బాగుంటుందనే ఆలోచన మెఱపులా తట్టింది. ఆని.

"ఎవరూ మా శారదగారేనా? ఆవిణ్ణి గురించి ఒక్క మాటలో చెప్పాలంటే"దివోన్లీ ఎక్సలెంట్ టీచర్ యిన్ అవర్ స్కూల్" అంది, పదవ తరగతి ఇంగ్లీషంతా వెలగబెడుతూ.

"మీకూ వస్తుందాయేం"

"ఆ ఇంగ్లీషుకు, మేథ్స్‌కూ అవిడే నిజంగాలవన్నయ్యా. అల్ల అవిడలెక్కలు చెప్పుతుంటేఎక్కాలురానివాళ్లకైనా పెద్ద పెద్ద ప్రాబ్లమ్స్ అర్థమౌతాయంటే నమ్ము. ఇంగ్లీష్ పొయిట్రీ చెప్పిందంటే అబ్బబ్బ ఎంతబాగా చెపుందో! నే చెప్పలేను"

నిర్మలను పరైనా పలుకరిస్తేచాలు రోజులకొద్దీ మాట్లాడుతుంది.

"చాలుచాలు అవిడ టీచింగును గురించిదాదు నేనడిగేది" అని నేను విసుక్కోవటం, "టీచర్ గారి టీచింగును గురించి కాక వాకింకేం తెలుసయ్" అంటూ మూతి వదమూడువంకర్లుతిప్పి నిర్మల విసురుగా వెళ్లటం వెంటవెంటనే జరిగిపోయినై.

"నిజమే, శారద వ్యక్తిగత విషయాలేలా తెలుసయ్, నిర్మలకు?" అనిపించి అప్పటికి సరిపెట్టుకున్నాను.

కూడా తెలుసుకోవచ్చు ననిపించింది. ఆలోచన అమ్మకు నివేదించటం, ఆచరణలో పెట్టటం అరోజే జరిగిపోయినై. నిర్మలకు పాఠం చెప్పటానికి శారద రోజూ మాయింటికే వచ్చేటట్లు ఏర్పాటైంది. వొప్పందం. ప్రతిరోజూ వుదయంపూట వచ్చి, ఒకగంట పాఠం చెప్పి వెళ్తూ వుండేది శారద.

ఆవేళ ఆదివారం—

మామూలుగా ఎనిమిదింటికి వచ్చింది శారద.

"కూర్చోండి. నిర్మల స్నానం చేస్తున్నది" అంటూ ఆమె హాల్లోకి రాగానే ఆహ్వానించాను.

కుర్చీలో కూర్చుని ఏదో పుస్తకం తిరగేయటం మొదలెట్టిందామె, కొద్ది క్షణాలైన తర్వాత నేనే అడిగాను. "చూడండి మీరేమీ అనుకోనంటే వొక్క విషయం అడగాలని వుంది" అని.

పుస్తకం ప్రక్కకుతీసి "ఏ విటీ" అన్నట్లు చూసింది.

"మీకారోజు గుర్తు వుందికదూ. ట్యుటోరియల్ కాలేజీ దగ్గర వాళ్లలా అన్నవృత్తుంచిమిమ్మల్నిగురించి తెలుసుకోవాలని వుంది"

ఆమె మొహంలో విచారం గోచరించింది. మౌనంగా తలవంచుకుంది.

"నేనిలా అడుగుతున్నందుకుమరోలా అనుకోకండి. 'లోకులు వలుగాకులు' అన్నారు. ఉన్నవీ లేనివీ ఏవేవో విషయాలు కల్పించుకుని అనుకోవటం వాళ్ల నైజం అలా అనుకుని బాధపడకుండా వుండలేం బాధపడి వాళ్లతత్వం మార్చకలిగిందీ లేదు అరోజు మీ కళ్లల్లో తిరిగిన నీళ్లుచూసి చాలా విచారించాను నేను మీకిభయంతరం లేకుంటే మీ బాధను తెలియజేయండి" అన్నాను, ఆమె ముఖవళికల్ని పరీక్షిస్తూ.

కొద్ది క్షణాలు తటపటాయించి అన్నది "నామీద ఇలాంటి సానుభూతి కలిగిన మీకుశాక మరెవరికి చెప్తాను నాకథ.-కాని. ఇప్పుడు కాదు"

"సరేలేటి మా అన్నయ్యేదో 'వాస్తు' తున్నాడు "అంటూ నిర్మల అక్కడికి రావటంతో మాయిద్దరి సంభాషణకీ అంతరాయం కలిగింది.

వన్నగావచ్చి "నీసురించే" అన్నది శారద. ఆమె పాఠం ప్రారంభించేసరికి వేమ వెళ్లిపోయాను.

ఆవేళ ఏవో మాటల సందర్భంలో చెప్పాను. అమ్మతో శారదను గురించి యిలా అనుకుంటున్నారని ఆవిడకూ తెలుపట యీ విషయం. ఇరుగుపొరుగు అమ్మలక్కల దృష్టిలో కూడా 'మొగుణ్ణి వదిలేసిన పంతులమ్మ'గానే వుండరట శారద.

"ఏమిటోరా. ప్రొద్దున్నే వస్తుందామె రోజూ ఆ సమయంలో నాకేమో వటట్లోనే పరిపోతుంది. చాలా రోజుల్నుంచీ నాకూ కనుక్కోవాలనే వుంది ఆ అమ్మాయి సంగతి ఏదీ పడట లేదు" అందావిడ.

అవిడకూ శారదను గురించితెలుసుకోవాలనిపించేసరికి. విషయాలు, వివరాలు ఆమేసేకరిస్తుందనిపించింది వాకుదాంతో అప్పటికా విషయాన్ని గురించి ఆలోచించటం మానేశాను.

వారం రోజులు శలవు మీద మా వూరెళ్ళి తిరిగొచ్చేసరికి తెలిసి దిశారదకు జ్వరంగా వుందని రాత్రి భోజనం దగ్గర అమ్మే చెప్పింది. "నాలుగు రోజుల్నుంచీ లేవటం లేదట చేసాయంత్రం వెళ్ళి చూసొచ్చాను. పాపం దూమకు పోయిందిరా. ఆ అమ్మాయికి

(మిగతా 4వ పేజీలో)

ఆధునిక సాహిత్యంలో నగరజీవితం

పూర్వకావ్యాలలో నగరజీవితం రాజాస్థానాలనుఆశ్రయించుకుని వుండేది కథానాయకుడైన రాజుగారికోట, దాని చుట్టూవున్న అగడ్త, రాజసైన్యంలోని రథాశ్వగజపదాతిదళ వరసలు విరివిగా కనిపిస్తాయి అవాటి చతుర్వర్ణాల ప్రజలెట్టివారో తెలిపే పద్యాలు పుష్పలావికల వర్ణన తప్పనిసరి వీటినిండా తలమునకలుగా ఒకే మూసలో పోసిన ఊహలు, ఉత్ప్రేక్షలు ఇంకా లోతుగా వెళ్లి పరిశీలనచేసి వ్యాఖ్యానాలు చెప్తే ఏమోగాని స్థూలంగా పాఠకుడికి కనిపించేది మాత్రమింతే బహుముఖమైన ప్రజాజీవిత చిత్రణ అనాటి కవుల ఆశయంగా లేదు.

ఆధునిక కవితాయుగంప్రారంభమైన తర్వాత. సాహిత్యవేత్తల మనస్సులు సాంఘిక వ్యవస్థలోని మంచీ చెడువైపుకు సరళిన తర్వాత నే-అంటే రచయితలకు అభ్యుదయ సాంఘిక చైతన్యం అలవడిన తర్వాతనే ప్రజా జీవితం కవితలో ప్రతిఫలించడం మొదలు పెట్టింది. తన పర్వస్వం త్యాగంచేసి మార్పుకోసం పోరాడిన గాంధీజీవిత మహనీయుల వీరగాథలు కావ్యవస్తువులు కావడం అప్పటికీ ఇప్పటికీ ఒకటే కాని బతుకుతో పోరాడలేక బాధనడే సామాన్యుల జీవిత చిత్రణ ప్రారంభం కావడం ఈయుగం ప్రత్యేకత ఈ సామాన్యులలో ఏ ఒక్కడూ సర్వలక్షణ శోభితుడైన కావ్యనాయకుడు కాలేడు కనుక సామాజికజీవితం సామూహికంగానే చిత్రించవలసి వస్తుంది. ఆధునిక కావ్యాలలో ఈ సామూహిక జ

రంగపతి

(8 వ పేజీ తరువాయి)

గారు" అన్నది స్నేహితులు కొత్తగా కలిసే అప్పుడు పాశ్చాత్యులు ముద్దులు పెట్టుకుంటారు. వాటిలో ఉన్న భేదాల పాళం ఇంకా నేర్చుకోనిజూలీ తన బావకు అప్పుడప్పుడే ఒకవేడి ముద్దు ఇచ్చింది దీంట్లో తప్పేముంది! కానీ జూలీచేసిన ఈ పనికి కళాధరుడికి వందిరి మీద వెన్నెలలు అలా తన అవయవాల్లోకి ప్రాకినట్లయింది. జూలీ మెత్తని పెదవులు తన పెదాలు తాకినప్పుడు ఏదో ఒక వింతపదార్థం అతని చైతన్యాన్ని మొద్దు బారిజేసింది. అతని ఒడలు పులకించినది. ఇంగ్లీషు ఆచారాన్ని నిర్వహించిన జూలీ తొందర్లో సాహసం చేసిందేగాని ఆమె శరీరానికి ఇప్పుడిప్పుడు సిగుఅనిపించి రి శరీరమంతా వేడివేడి నిట్టూర్పులు బుసకొడుతున్నట్లనిపించింది. అనురాగాని కి బాల్యమూ యౌవనమన్న భేదమేముంది? అన్ని వేళల్లోనూ అది హృదయంలో దొంగవలె దాగి ఉంటుంది. అది ఒక్కప్పుడేనా దాంట్లో ఏవో కొన్ని అంటరాని సంకేతాలు ఉన్నాయి. ఆ సంకేతాలను అందుకోవడానికి తహతహలాడే ఉద్రేకాల్ని తల్లులనే హెచ్చరికలు కావలా కాస్తుంటవి. 'ఆ పూవును త్రుంచకోకు' 'ఈ పమిటను సర్దుకో' పువ్వుత్రుంచి అవృతశరీరానికి అగ్రాసించితే ఎంత సంతృప్తి కలుగుతుందో తల్లులనే ఈ హెచ్చరికలకు ఏమి తెలుస్తుంది! తల్లులకు భవిష్యత్తు తెలుస్తుంది గాని వర్తమానం తెలియదు. అతిరుచ్య పదార్థాల్ని రుచి పోయేంతవరకూ బాల్లు కొసరికొసరే ఇస్తుంటారు.

ఆ పర్వకూడా అలాంటిదేనాలోలు తల్లి వారిస్తుంది. కళాధరుడు ప్రేమా మాధుర్యంతో బరువెక్కిపోయిన శరీరాన్ని ఏదో విధంగా ప్రవాహద్వారం తెలువలకు దాటించాడు. ఇప్పుడాతని హృదయం ఊహలకందని ఆనందవాడల్లో తూగినవాడి లేచి లేచిపోతుంది. ఏమిటో మధురస్వప్నం. ఏదో ఒక ఉద్భావం. లోలోన మంటపొరల్ను చీల్చుకువచ్చే చిన్న అంకురంలా! ఆశ్చర్యం! అతని గళం నుండి ఒక కూనిరాగం బయటికి విన వచ్చింది. అతనిగొంతు కొత్తదన్న ఎత్తుతున్నట్లని పించింది. అతనిహృదయంలో కోకిల కూర్చొని రాగాలు తీస్తున్న తేమో కళాధరుడు కంఠాన్ని మళ్ళీ సవరించుకున్నాడు. మళ్ళీ ఏదో కూని రాగం.

"ఏమిరోయి, మామ కూతురు ముద్దుకు గొంతులోకూడా రాగాలు పలుకుతున్నాయే" అన్నదికల్లి కళాధరుడు సిగ్గుతో తలవంచాడు. అతడి కళ్ళపై కొంచెం అరుణ కాంతి. నిజంగా తన గొంతులో ఏవో రాగాలు ఉన్నై.

అరాత్రి భోజనం పర్యవసించుతూ శ్రీనివాసమ్మ భర్తతో అన్నది

"మీ కూతురుకు ఇంగ్లీషు నేర్పితే నేర్పండి. కాని ఇంగ్లీషు ఆలాపాలు నేర్పకండి."

భగీరథమూర్తి నవ్వాడు.

"ఇంగ్లీషు నేర్పడమంటే అపరాలు నేర్పడంలాంటి. అపరాల మాటునఉన్న వాళ్ళ జీవితాన్ని కూడా నేర్పవలసి ఉంటుంది."

"అలా అయితే జూలీ లేడీ డాక్టరు కాలేదు."

"మరి ఇంకేమవుతుంది?"

"శుద్ధమైన ఇండియా పిల్ల అవుతుంది."

"అయితే జూలీని ఇండియా పిల్ల చేస్తాను."

"కళాధరుడు చూడండి అచ్చంగా భారతీయ బాలకుమారుడిలా జులపాలూ వాడుస్తూ "

"అవును వాటాలు వేసే వాడి లాగా."

"మీ జూలీ అలాంటి జులపాలున్న భారతీయ కుమారుణ్ణి చేసుకుంటే మీరేం చేస్తారు."

"మా జూలీ అలాంటివాణ్ణి ఎప్పుడూ చేసుకోదు."

"మీ జూలీ భర్తకు క్రాపు వుండాలి గదా!"

"ఇప్పుడా సంగతి ఎందుకు? ఎప్పుడూ పెళ్ళి... పెళ్ళి. ఈ ఇండియాలో 'పిల్ల'తో పాటు 'పెళ్ళి' అనే శబ్దంకూడా పుట్టుతుంది. వాన్సన్స్ భర్త గట్టిగా విసుక్కున్నాడు. శ్రీనివాసమ్మ మాట్లాడలేదు.

తల్లి తండ్రి మధ్య జరిగిన సంభాషణ అంతా జూలీ వంటగదిగోడ వారుకొని కనపడకుండా విన్నది తరువాత మెల్లగా వచ్చి బయట పచారీగోడకు ఆనుకుని ఉన్న అరుగుమీద కూర్చున్నది. పెళ్ళి అనేమాట జూలికికూడా చాలా కటువుగా తోచింది. మొన్నసే తన వీధిని వచ్చిన ఒక పెళ్ళి ఊరేగింపును చూచింది. పల్లకిలో పెళ్ళికూతురునే ఒక అడపిల్ల, పెళ్ళికొడుకు అనే ఒక మగపిల్లవాడు కూర్చొనిఉన్నారు మొఖానికి వాసికం బుగ్గన కాటుక, తలమీద పెళ్ళికొడుక్కి పెద్ద తలగుడ్డా, పిల్లకు తలటిపోసి గి తెనజుట్టు, మొఖంనిండా పసుపూ, కుంకుమా, రంగురంగులువేసిన పిందెలు, మూకుళ్ళు, పైన గుమ్మడికాయలు వ్రేలాడుతూ—అదంతా నిజంగా వాటాలవాళ్ళకు వేషాలువేసి ఊరేగించినట్లుంది జూలీమీద ఏ ఆధ్యాదనమూ లేకుండా చెమటసీళ్లు పొట్టలమీద పడేటట్టు ఊగి ఊగి డోళ్లువాయించే మంగళి వాళ్ళను చూస్తే మరీ డోకువేసింది వాళ్ళకు జులపాలు ఉన్నాయి. కళాధరుడి జులపాలులాంటివి కాకపోయినా అవి జులపాలే ఈ మాటకొస్తే తనకు మాత్రం జులపాలు లేవూ! అయినా

"నాకు సరిపడుతు దినాన్నా! నీకు?"

"నన్ను ఈ పాటలు ఏమీ చేయలేవు. నేను పాటలులేనిదేశం వెళ్లి చదువుకు వచ్చాను.

"ఆదేశంలో పాటలులేవా!

ఒకప్పుడు ఉండేవి. ఇప్పుడు లేవు ఇప్పుడు ఉన్నా ఆపాటలు ఎవరూ వినరు.

"అక్కడ పూవులూ చందమామలూ లేవా"

"పూవులున్నాయి, చందమామా ఉన్నది. అక్కడి చందమామలో జింక లేదు. వృక్షాలు కొండలు అడవులు ఉన్నాయి అక్కడి పూవుల్లో మకరందం ధానిమీద తుమ్మెదలు లేవు ఏవో ఈగలు నిరంతరం పువ్వులమీద శ్రమ చేస్తూ ఉంటవి. వాటిరెక్కల్లో ఝుంకారం లేదు. నిశ్వాసవాయువులు అటు ఇటూ వీస్తుంటే ఆరామ ప్రదేశాలన్నీ కంపించి పోతవి తుమ్మెదలు అప్పుడప్పుడు పూతోటల్నుకూడా పెళ్ళగించుకు పోతవి.

"అక్కడ ఆటలుకూడా లేవా!"

ఆటలెందుకులేవు.... మనదేశంలోని భరత వాట్యంలాంటి ఆటలులేవు. ఆ ఆటల్లో వ్యాయామం ఉంది. దేహపుష్టి ఉంది.

"నాన్నా! అవి అందంగా ఉండవన్న మాట"

"ఆ అందంలో కూడా ఏదో జీవిత సమస్య ఉంది. అక్కడ స్వప్నంలోకూడా మెలుకువ ఉంది. వాళ్లు కన్నులుతెరిచి కలలు కంటారు."

"అయితే నాన్నా! ఆకల, వనిలాంటి దన్నమాట అటువంటి కలలెందుకు? మొన్ననాకు ఒకకల వచ్చింది అది నన్ను ఎక్కడికి తీసుకువెళ్లిందో నాకే తెలియదు."

"అది తప్పుడు కలమ్మా. కల అన్న తరువాత అది మనల్ను ఎక్కడికి తీసుకు వెళుతుందో తప్పనిసరిగా తెలియాలి. పాట అలాకాదు. అదిమనను ఎక్కడికి తీసుకు వెళ్ళగూడదు.

"అయితే నీకు కళాధరుడిపాట బాగో లేదన్నమాట"

"నీకు బాగుందా!"

"నాకూ బాగో లేదులే"

"నాకు తెలుసునమ్మా ఈ పాటలు నీకు నచ్చవు"

"మరి ఆదేశంపాట వినిపించు, ఎలా ఉంటుందో చూస్తా" "ఆ పాట చాలా బాగుంటుంది" అంటూ భగీరథమూర్తి జూలీని పైపు మిషనువద్దకు తీసుకు వెళ్లాడు.

"ఇది పాడుతుంది నీకు తెలుసునా!"

"పాడుతుందా?"

"నీకు ఎన్నో పాటలు నేర్పుతుంది. ఈ పాటనివు నేర్చుకుంటూఉండు. నెమ్మదిమీద ఇంకా ఈ పాటకు ప్రక్కపాటలు పాడే వాద్యయంత్రాలు ఎన్నో తెప్పిస్తాను. అయినా అక్కడి జ్ఞానకముంచుకో జూలీ! నీవు ఏప్పుడూ పాటకు బానిసవు కాకోకు. పాట నీకు బానిస కావాలి."

తండ్రి చెప్పింది జూలీకి ఏమీ అర్థం కాలేదు. అయినా ఆ రెండు మాటలు వినడానికి చాలా బాగున్నాయి కాబట్టి జ్ఞాపకముంచుకుంది.

(ఇక్కడ రంగపతిగారింట్లో శంభుడు కళాధరుడు.) 'ఓరి నువ్వు పాట చాలా బాగా పాడుతావురా. మరి నాకు చెప్పలేదేం' అన్నాడు శంభుడు,

'నాకు మాత్రం తెలుసునా ఏమిటి?'

'అయితే ఎట్లా పాడేవు?'

''శంభూ! ఒక గమ్మత్తు' అంటూ కళాధరుడునవారుమంచంచూపించాడు

వెన్నెల్లో వాళ్ళిద్దరూ నవారుమంచం మీద పడుకున్నారు. మళ్ళీ చాలీచాలని దువ్వటి వీళ్ళను ఆ దువ్వటి వదలడం లేదు చలిఉన్నా లేకపోయినా వగలైనా, రాత్రి అయినా దువ్వటి కప్పుకొనడం వాళ్ళకు అలవాటైపోయింది అది కప్పుకుంటే ఏదో ఏకాంతంలో ఒక గుడారంలో ఉన్నట్టుంటుంది వాళ్ళకు.

కళాధరుడు ఏమిటో అంటున్నాడు. శంభుడు ఊఁ—ఊఁ అంటున్నాడు. ఒక పెద్ద ఊఁ. దానిపక్కనే రెండు చిన్న ఊఁ....ఊఁ....లు. మళ్ళీ ఒక కత్తిరింపులాంటి నవ్వు. మళ్ళీ పెద్దగా ఊఁ అని దీర్ఘం. శంభుడు వరుసగా కొన్ని ఊఁ—ఊఁలు కొట్టి ఒక్కసారి గొల్లుమని నవ్వాడు. కళాధరుడూ నవ్వాడు. ఇద్దరూ కలిసి నవ్వారు. పక్క అంతా వెదిరిపోయింది. మళ్ళీ ఇద్దరూ ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు. ఇదంతా గుడారంలోనే.

సూర్యకాంతమ్మ మంచం పక్కగా పోతూ "ఏమిటిరా! అంతనవ్వు ఎందుకు వస్తుంది" అన్నది అంతలోకి సుభద్రమ్మకూడా వచ్చింది.

ఎమిటో తెగనవుతున్నారు పిచ్చి సన్యాసులు అన్నది సూర్యకాంతమ్మ.

నవ్వుతారు నవ్వుతారు ఒట్టు కొంగ పెధవలై పోతున్నారు" అంటూ సుభద్రమ్మ లోనికి వెళ్ళిపోయింది.

కళాధరుడు శంభుడు లండను మామయ్య-జూలీ అన్న శీర్షికమీద మాట్లాడుకుంటున్నారు.

కళాధరుడు అన్నాడు జూలీ బలే ఎరుపుగా అచ్చగా మామయ్యే."

శంభుడు అన్నాడు వాళ్ళదేం ఎరుపోయి నిలుక్కుగుడ్లు వేసుకుంటుంటే అల్లా కనిపించుకున్నారు."

"మామయ్యనుబట్టి లేనప్పుడుకూడా చూడాలి లేకా ఎంత ఎర్రగా ఉన్నాడను కున్నావ్."

"వాళ్ళేదో పూసుకుంటారు లేరా"

"జూలీ పువ్వులెక్కడ పెట్టుకుంటుందిరా"

"ముక్కుల్లోనూ, నోట్లోనూ"

"నోట్లోకూడానా!"

"కాడతోకూడాకోసి పెదానికిఅంటించుకొని తిరుగుతుందిరా అది ఫ్యాషనట"

"తొట్టుకూడా పెట్టుకోదు."

"వాళ్ళమ్మ పెడితే బయటికొచ్చి తుడిపేసుకుంటుంది.

"బయటికి వస్తుందా?"

"ఎప్పుడో వస్తుంది వచ్చినప్పుడు కోతిని చుట్టుముట్టినట్టు పిల్లలందరూ చుట్టూ మూగేస్తారు. వెంటనే లోపలికి పోతుంది."

"దాన్ని ఎవడు పెళ్ళిచేసుకు టాడో గాని....."

"దాన్ని ఎవడూ చేసుకోడు. అది లవ్వు చేస్తుందిరా "

"నిన్నెప్పుడైనా లవ్వు చేసిందిరా శంభూ!"

"ఒకరోజున నేనుబజారుకు వెళుతు లేగేటు దగ్గరకువచ్చి నిలబడి 'ఓ అబ్బాయి! ఆ గాలిపటము ఇస్తావా' అన్నది. ఓ అబ్బాయి ఏమిటీ? నేను అబ్బాయినట"

"దాన్ని నువ్వు చేసుకోరా!"

"కాదు నువ్వే చేసుకోరా."

"కాదు నువ్వే."

"కాదు నువ్వే."

"నువ్వే "

మూర్పుదేశానికి సుభద్రమ్మా. మురారి, కళాధరుడూ ఈవేళే ప్రయాణమయ్యారు. మురారిముందేవెళ్ళి స్టేషను వద్ద కూర్చున్నాడు. సూర్యకాంతమ్మ అక్కను పంపించడానికి సులోచిదాకా వెళ్ళింది రంగపతి, శంభుడు స్టేషనుదాకా వెళ్ళాడు. ఇదివరకు రైలుకు వెళ్ళాలంటే "ఊరుకు ఉత్తరదిశగా క్రోశెడు దూరంలోఉన్న తూమూరు వెళ్ళి బండి ఎక్కవలసివచ్చేది ఇప్పుడు ఊరుకుదక్షిణాన సులోచికి మూడుఫర్లాంగుదూరంలో రైలుస్టేషను పడ్డది. ఈ స్టేషను పడటానికి కూడా భగీరథమూర్తే కారణమట ఊరుకు ఎగువలకు వెళ్ళి మేదినీపురం స్టేషన్‌లో బండి ఎక్కితే వాల్తేరు వైపుకు పోయే వాళ్ళందరూ సులోచివద్ద మంచున్న వాళ్ళకుకమపించుతారు బండిలోవాళ్ళు సులోచి మీది వాళ్ళకు చేతులూపడం సులోచి మీది వాళ్ళు బండిలోవాళ్ళకు చేతులూపడం రోజూపరిపాటి. ఫలానాబాడు లెఖబాడ వెలుతున్నాడు, ఫలానాబాడు ఏలూరు వెళుతున్నాడు అని అక్కడ నిలుచున్న వారు బండి తూమూరు వెళ్ళిందాకా చెప్పుకుంటారు రైలుకట్ట ప్రక్కనే కాలవకట్టఉంది ఈ రెండు కట్టలు ఈ ఊరుకు చాలా దగ్గరలో ఉండటంవల్ల కాలవ ప్రయోజనం రైలు ప్రయోజనం ఈఊరివాళ్ళకు తెలిసినంతగా ఇంకే ఊరి వాళ్ళకూ. రేలియదు కాని గొడ్లను మళ్ళేసుకునే పిల్లలు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ఎన్నో వళువులు పాపం ప్రతియేడూ ఈ రైళ్ళ క్రిందబడి చచ్చిపోతూ ఉంటవి. రైలు దగ్గరలో ఉండటంవల్ల మేదినీపుర వాసులకు రైలుకు సంబంధించిన ఎన్నో విచిత్రమైన నాగరికతలు అబ్బినై రైలు కూతవేసి చాలా దగ్గరకు వచ్చేందాకా లేవకపోవడం, రైలు వట్టాలమీదకూర్చుని దాడి, పులిజూదమూ ఆడటం, రైలు ఎక్కినవాళ్ళు పెట్టె అంతా ఖాళీగా ఉన్నా పెట్టెలో కూర్చొనకుండా ఖాళీగా ఊచలుబట్టుక నుంచొనడం, బండి పాండం ఆగకుండా దిగడం, బండి కదులుతూ ఉండగా ఎక్కడం, ఇలాంటి సభ్యతలెన్నో వాళ్ళు నేర్చుకున్నారు. ఎవరో మునలమ్మలు తప్పితనేగాని మెలుపోయినా ఎక్స్‌ప్రెస్సు పోయినా వెర్రి మొగాలు వేసుకుని ప్రయాణీకుల వంక చూడరు.

శంభుడొకమూట భుజానవేసుకున్నాడు. కళాధరుడొక వంచి తీసుకున్నాడు రంగపతి చేతిలో కట్టెఉంది. సుభద్రమ్మ మంచినీళ్ళ మరచెంబు పట్టుకుంది. లోగడ ఎప్పుడు వెళ్ళినా ఆమె తూమూరు వరకు మీవాలో వెళ్ళేది కాని మీనాలో వెళ్ళడము మోకై పోయింది. రవాణా సౌకర్యాలు ఇంటిగుమ్మంవాకా వచ్చి వెనుకటి హుందాలను వెర్రి సాంప్రదాయాలుగా చేరినై చివై. ఇదివరకు తాము రైలుకట్టనే వెళుతున్నప్పుడు లైనుకు అవలివైపున ఈ వలివైపున బొమ్మజెముడుపొదలు వచ్చికొండగుట్టలులా ఇంతెత్తున కిక్కిరిసి ఉండేవి గుబ్బలు ఎర్రగావండి పిల్లలను ఆహ్వానిస్తూఉండేవి. ఎంత చిక్కుముళ్ళ పొదలలో ఉన్నా లెక్కచేయక ముళ్ళు చేతులకు గీరుకొని రక్తం సారలివస్తున్నా సరకు చేయక గుబ్బలు కోసుకుతినేవాళ్ళు అంత పెద్ద బొమ్మజెముడు మట్టలకు ఎక్కడనుంచి పట్టిందోపమో ఆ తెల్లపురుగు ఒక్కమట్ట లేకుండా తుడుచుకు తినివేసింది. అభేద్యంగా చిక్కుకొత్తుగా రాజుసుల హస్తాల్లా పెరిగిన ఆ పొదలు ఎంత భయంకరంగా ఉండేవి. ఆ భయంలోంచి ఆ వండిన గుబ్బల్ని కొంచుకోవడంలో ఎంత సాహసముండేది! వాటి ప్రక్కనే రైలు ప్రతుల్లో తుంగమొలిచిఉండేది. వానలకు నీళ్ళు నిలిచిన చిన్నిచిన్ని మడుగుల్లో కలువపూలు, భయంలోనే సృష్టి రామణీయకం ఉంటుందన్నట్టు అరాళపుమక్కల్లా వికసించి ఉండేవి. ఇప్పుడు ఆ తుంగలేదు, ఆ కలువపూలూ లేవు. ఎందువల్ల! ఆ బొమ్మజెముఘమట్టలసారంతో అక్కడ తుంగే మొలహాలనీ ఆ తుంగ మొలిచిన చోటే ఆ కలువపూలు వికసించాలనీ, అక్కడ అలాంటి పచ్చికే దుబ్బుగిట్టాలనీ, ఏమైనా రాసాయనిక ప్రక్రియలు మనకు తెలియనివి ఈ సృష్టిలో ఉన్నవేమో! ఒక కనపడని మార్పు చట్టూ ఎన్నో కనపడుతున్న మార్పులు అల్లుకొని ఉంటవి. ఒక సభ్యతవేరును నరికివేసినతరువాత ఆ చెట్టుఒక్కటే పోదు ఆ చెట్టుమీద నివసించే పక్షులుకూడా పోతవి దానిమీద క్రింద నివసించే జీవరాశిలో మార్పు వస్తుంది వెనుక అది వ్యాపించియున్న భూమి నిర్మాణంలో మార్పువస్తుంది. తద్వారా అచ్చటిమనుష్యుని నడకలోను మార్పువస్తుంది. అంతే ఒకతర మారింది అంటాము. విశాలమైన బొమ్మజెముడు వనం రూపుమాసిపోయి నందుకు సుభద్రమ్మకు ఇంకో ఏ భావమూ కలుగకపోయినా పెద్దఆశ్చర్యం మాత్రం కలిగింది. "నాన్నా! ఈ చెట్టులూ పుట్టలూ అన్నీ పోతున్నాయి. నీకు మూలికలకు ఇబ్బంది రావడంలేదుగదా!" అన్నది.

"ఎందుకు రామ్మా! మొన్న ఒక ఆకుకోసం ఎన్ని డొంకలు గాలించవలసి వచ్చిందో" ఈమాట అని రంగపతి ఆలోచనలోపడ్డాడు. నిజంగానే ఈ మూలికలన్నీపోతే తనవైద్యం ఏమికావాలి! తనరోగులకు తనేమిసమాధానంచెప్పాలి. పాపం అవృద్ధ రంగపతి ఏమితెలుసు ఈ చెట్టుపుట్టలతో. ఈ వనమూలికలతో, ఈ మందుమాకులతో ఏమీ సంబంధంలేని డాక్టరవేషాడు దేశంలో తయారవుతున్నాడని. తనమందులమీద, తన అనుభవంమీద రంగపతికి విచ్చివ్యామోహమే గాని తనకూ తనమందులకు ఈ బొమ్మజెముడు మట్టలకూ ఏమీ పోలికలేనిపరో ఒక క్రొత్త వైద్యవిధానం ఈ దేశంలో ప్రవేశపెట్టబడతాయిందని పాపం ఆపిచ్చి రంగపతికి ఏమి తెలుసు! అతను పెట్టుబుజానవేసుకొనివెళుతున్నాడు.

స్టేషనుక వెళ్ళిన అతగాటకు బండి వచ్చింది. సుభద్రమ్మకళాధరుడు ముందు పెట్టెలో ఎక్కారు. మురారి ఎక్కడ ఎక్కాడో తెలియదు, బండి ఎక్కుతూ సుభద్రమ్మఅన్నది. "నాన్నా అనాలుగు వందలు సూరాలెడ్డికి బయానా ఇచ్చి వేసేయి. ఇళ్ళస్థలంకూడా ఈ లోగా ఎక్కడైనా మాచిది చూడు. మేము మాళు పొర్లమికి వస్తాము " "వెళ్ళి రామ్మా కళాధరుడుజాగ్రత్త" అన్నాడు రంగపతి. గార్డు పచ్చజెండా ఊపాడు. "ఆయన ఎక్కడఎక్కారో శాస్త్రచూడు నాన్నా" అన్నది సుభద్రమ్మ "గార్డు పెట్టె వెనకాల ఎక్కాడులే" అన్నాడు రంగపతి. బండి కూతవేసి బాగవదిలింది. 'మీ ప్రయాణీకులకు ఏమీ పరవాలేదులే' అన్నట్టు పెద్దపిరుదు తిప్పుకుంటూ చివరి పెట్టె కూడా వెళ్ళిపోయింది. బండి సులోచివద్ద మలుపు తిరిగిందాకా రంగపతిబండివంక కన్నార్పకుండాచూశాడు. సులోచివద్ద నందనంకొని పెద్దమ్మకు కళాధరునకు, పెదనాన్నకూ చేతులు ఊపింది కళాధరుడు వెళుతున్న బండి సూగ జూలీమేడమీదనుంచి ఊయిమీదుగా అటుకొంచలవైపుకు వెళ్ళిపోయింది. సుభద్రమ్మ వెళ్ళిపోవడంతో పోతరాజు దొడ్డిలో ఏమీసందడి లేకుండాపోయింది రెండురోజులు జూలీ కళాధరుడి పాట కోసం నిరీక్షించింది కాని ఆ దొడ్డిలో ఇప్పుడు పాటలేదు [ఇంకా ఉంది]

దౌలత్ గీతాలు

[గాలిబ్ గీతాలు తెలుగు సాహిత్యంలో కొత్తపుటలు తెరిచాయో లేదో సాహిత్య పరిశీలకులు చెప్పాలి నేమనవి, గాలిబ్‌ని, నాకు తెలిసిన జీవిత వేదాంతాన్ని కలిపి నేను వండిన గీతాలు ఇవి. దౌలత్ అంటే ఉర్దూలో అర్థం డబ్బు అంటే నాకు పేరులోనే డబ్బు ఉందన్నమాట, నిజ జీవితం మాట ఎట్లా ఉన్నా. దౌలత్ గీతాలు అనే శీర్షికకు కవితాధనంగల గీతాలు అనికూడా అర్థం చెప్పుకోవచ్చు. అర్థం ముఖ్యం జీవితంలోను, సాహిత్యంలోను

—రచయిత్రి]

2. మీనాక్షి క(వ)ధ

తకుక్కున మెరిసే మీనాక్షినిచూసి
తల్లడిల్లిపోతాడు ఓ బాటసారి (అ)బ్రహ్మచారి
లిప్‌స్టిక్‌తో తడిసిన లిప్స్‌తో ఒక్క ముద్దు కోరతాడు
ఆ ముద్దుకోసం ముల్లోకాలను త్యజిస్తానంటాడు మాయలోడు
ఉప్పొంగిపోయి ఆ పూబోడి మన్మథ బాణానికి గురిఅవుతుంది
నీరస పడిపోయిన నీరజాక్షికి గుడ్ బై చెప్తాడు ఆ కొంటెగాడు
కళంకంతో కళలేని కళ్ళతో శాకుల (లోకుల)
పోట్లతో ఇక జీవితానికి గుడ్ బై చెప్తుంది ఒకనాటి మీనాక్షి

2. అరుపచ్చని అహింస

కజ్జపెట్టి కొడ్తాడు చెట్టును కాయకోసం నరుడు
దెబ్బతిని కాయనిస్తుంది కోపంలేని చెట్టు
ఆ కాయ తిని పారేస్తాడు విత్తులు నేలపై
పారేసిన విత్తులోంచి మొలక లేస్తుంది
చూస్తుండగానే, తన విశాల బాహువులు చాచి
దగాపడిన తమ్ముళ్ళకు నీడ నిస్తుంది.

3. పోస్టుమార్టం

కోలాహలం విని తోసుకొనిపోయాను లోనికి
హాలాహలం తిని చచ్చిపోయాడట ఫేలైనందుకు ఫీలై,
దూసుకొని వచ్చింది వార్త.
పరీక్ష తప్పినవాణ్ణి పరీక్షించడానికి తీసుకెళ్ళారు.

4. మాయ

రైలుపెట్టెలో చూపులు
రైలు స్టేషన్‌లో కాంబూలాలు
ఈ మార్కెట్‌లో పెళ్ళి, వచ్చే మార్కెట్‌లో పిల్ల
ఆ పిల్లకోసం కావాలి ఆయా
ఆ ఆయా కోసం కావాలి రూపాయ
రూపాయకోసం చేయాలి గడియకోమాయ,

5. మధ్య తరగతి

ఆఫీస్‌లో తండ్రి శవం
మనస్సులో డబ్బులేని భయం.
ధనం లేనిదే నడవదు శవం
వదరా భాయీ వజాన్ ఇంటికి.

6. సిస్టరూ-ట్రాన్సిస్టరూ

మ్యూజియమ్ చూడాలని వెళ్ళాను సిస్టరుతో వోపారి
మ్యూజిక్ వినిపించింది లైట్‌గా వో బొమ్మ దగ్గర, ఈ
మ్యూజిక్ కనిపెట్టాలని దగ్గరగా వెళ్ళాను.
కా పక్కగా పోయింది వో అమ్మాయి ట్రాన్సిస్టర్‌తో.

7. చక్రభ్రమణం

తల్లికి పిల్లపై ప్రేమ, ఆ
పిల్లకు ప్రియునిపై ప్రేమ, ఆ
ప్రియునికి మరొకరి సతిపై ప్రేమ, ఆ
సతికి మరొకరి పతిపై .

8. పేదవాడూ-పెద్దవాడూ

రెక్క ఆడితే డొక్క ఆడుతుంది పేదవారికి
డొక్క మాత్రమే ఆడుతుంది పెద్దవానికి
రెక్కే ఆడుతుంది ఒక్కొక్కసారి పేదవానికి
డొక్కకూడ ఆడదు ఒక్కొక్కసారి పెద్దవారికి అశీర్తి చేసి.

9. ఆఫీసు శ్రీకృష్ణుడు

నోటిలో ముద్ద
చేతిలో కొర్కా
వాటీపై కళ్ళు
మనస్సులో బస్సు
ఆఫీసులో 'లేట్ కమర్' విదురు.

10. ఇద్దరు వనితలు

వాలన్ తిరా తెచ్చింది కీర్తి అకాశంలో ఎగిరి
క్రిస్టిన్ కీలర్ తెచ్చింది అపకీర్తి కామిక రైమై
ఇద్దరూ వనితలే చరిత్రల్లో ఎక్కినవారే
ఇద్దరికీ ఆట్టే తేడాలేదు కోరికల తీవ్రతలో.

—దౌలత్ బేగం

నీలినీడలు

(8 వ పేజీతరువాయి)

తల్లి తప్ప ఎవరూ లేరు ఏవిటో వాళ్ల దంతా ఒక జోళ్ళ" అని

"ఏమిటమ్మా అది" అంటూ పుత్సుకతని ప్రకటించాను

"అదా ఏదుంది. లతణంగా విద్యేయ్యే దాకా చదివించి ఒక్కగా నొక్క పిల్ల అని మంచి సంబంధం చూసి పెళ్ళి చేశారట. అప్పటికే వాళ్ళ కాన్నగారు వున్నారుటలే శారద భర్తకూడా విద్యేయ్యే పాసయ్యాడట పైగా పాతికెకరాల మాగాణీ గొడ్డూ గోదా వున్నయ్‌ట " అని కొంచెం పేపు ఆపి "అదంతా అదుకనే తాగలేక పోయినా. పిల్ల భవిష్యత్తు కోసమని ఐదు వేలు కట్నం మిచ్చి పెళ్ళి చేశారట." అన్నది అమ్మ నాకళ్ళల్లోకి చూస్తూ.

భోజనం పూర్తి చేసి లేచాను

హాల్లో కోచ్చేసరికి నిర్మల ఎవరితోనో మాట్లాడుతున్నది నన్ను చూసి ఆ నూతన వ్యక్తి లేచి నిలబడింది. ఎవరన్నట్లు నిర్మలవైపు చూడటంతో చెప్పింది" శారదగారి తల్లి. పీకోసమే వచ్చారు" అని.

ఎందుకో అర్థం కాలేదు నాకు.

"మీరా ఏవిటిలా వచ్చారు" అంటూ అమ్మకూడా అక్కడికి చేరింది.

"అమ్మాయి కి జ్వరం తీవ్రంగా వుందండి ఏవో పిచ్చి చూపులు చూస్తున్నది డాక్టర్ని పిలుచుకు రావాలన్నా ఎవరూ మగదిక్కు లేరు. అందుకని...." అని సంకోచంగా అర్థోక్తిలో ఆపేసింది. నన్ను చూస్తూ.

ఆమె కంఠంలో ధ్వనించిన ఆవేదనకు నేను జాలపడ్డాను. "పదండి నే వెళ్ళొస్తాను" అంటూ షర్ట్ తీసుకుని బయల్దేరాను.

"వస్తానండి" అని ఆడ అమ్మ దగ్గలు శలవు తీసుకుని నన్నునుసరించింది

"అదికాదే నిర్మలా. వారొచ్చి ఎంతసేపయిందో యేమో లోపలికొచ్చి మాతో చెప్పవేమే" అంటూ అమ్మ నిర్మలను మందలించటం వెళ్తున్నవాటు నన్నుగా వినిపిస్తున్నది.

డాక్టర్ని తీసుకుని శారద వాళ్ళింటికి చేరుకున్నాను. జ్వర తీవ్రతతో పిచ్చిగా చూస్తున్నది శారద. ఇంజెక్షనిచ్చి వెళ్ళిపోయాడు డాక్టరు" ఫర్వాలేదు. తెల్లవారే సరికి తగ్గిపోతుందని కొద్ది సేపు కూర్చుని శారద తల్లికి ధైర్యం చెప్పి వచ్చేశాను నేనుకూడా.

మధ్యాహ్నం పుదయం నేవెళ్ళేసరికి పేపర్ చూస్తున్నది శారద నన్నుచూసి. "రండి" అంటూ లేవటానికి ప్రయత్నించింది

"ఫర్వాలేదు. పడుకోండి" అంటూ నేనూ కుర్చీలో కూర్చున్నాను.

"రాత్రి మీకు చాలా శ్రమ యిచ్చినట ఏంచేశారోనండి ఒక్కసారిగా జ్వరం హెచ్చిపోయింది"

"అదా శ్రమ యేముందిలెండి. ఇదీ ఒక పువ్వుకారమేగా?" యథాలాపంగా అని పేపర్ తీసుకున్నాను.

"బలేవారేవే నమయానికి మీరూ లేకపోతే మా అమ్మ కెంపేలుపడిపోయేది "

మొహమాటమంటే గిట్టదువాకు. ఆ సంకోచమణిని అక్కడితో తుంచేయాలని "అదిసరే, పెద్దచేరే చూశారా యీ పూట?" అన్నాను.

"కార్డల్‌లోనే వుందిలెండి." అని "నిర్మలని స్కూలు కెళ్ళేటప్పుడు రమ్మని చెప్తారా, లీవ్ అప్లికేషన్ వంపాలి" అన్నది.

"అలాగే.... వస్తానండి. సాయంత్రం మళ్ళీ వస్తాను " అంటూ వచ్చేశాను.

ఆ సాయంత్రానికి శారద యింకా వుత్సాహంగా కనిపించింది.

"రండి మీకోసమే ఎదురుచూస్తున్నానం"టూ ఆహ్వానించింది నేవెళ్ళగానే ఆమె ఆరోగ్యాన్ని గురించి పరామర్శించే లోగానే, కాఫీలు తెచ్చింది వాళ్ళమ్మ.

"అయితే రేపే స్కూలుకు అటెండవుతారన్న మాట. పోనీ యింకో రెండు రోజులు రెస్టు తీసుకోకూడూ" అన్నాను కాఫీ సిప్ చేస్తూ.

"ఎందుకుకండి మామూలు మనిషైపోతిని గదా మీదయవలన అన్న దామె కాఫీ కప్పు క్రింద పెడుతూ.

"ఎంతమాట, వాడయేముందండి" అని "మీరు స్కూల్లో చేరి ఎన్నేళ్ళయిందండి" అని ప్రశ్నించాను.

"ఎన్నోవేళ్లా, క్రితం సంవత్సరమేనేను విద్యార్థి పూర్తిచేసింది. నా ఫస్ట్ అపాయింట్ మెంటు యీ స్కూల్లోనే"

వేసింకేదో అడుగుదామను కొనే లోగా ఆవిడే అంది, "అలాతోటలో కూర్చుని మాట్లాడుకోవచ్చు, రండి" అని

మౌనంగా ఆమెనుమరించాను. ఇద్దరం వెళ్ళి సన్నజాజి వందిరిముందు గడ్డిలో కూర్చున్నాం కొంచెం సేపయిన తర్వాత మొదలెట్టిందామె.

"నాకథను వినాలనివుందన్నారుకాని నొకరికి చెప్పుకోతగింది కాదది అయినా మీరెంతో ఆప్యాయతతో, పానుభూతితో అడిగారు కనుక చెప్పుకోవాలనిపించింది. నాకూ వొక అన్నయ్యవుంటే నాదారను తెలుసుకోవటానికి తహతహ లాడడా అనిపించే మీకు చెప్తాన్నాను

ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాను. తలవంచుకుని గడ్డిపోచను మునివేటకొరుకుతున్నదామె నాకేం మాట్లాడాలో తెలియలేదు. ఒక్క క్షణమాగి అన్నా

ఈవారం గ్రహబలం

24-11-1963 మొదలు 30-11-1963 వరకు

గ్రహస్థితి

మీనంలో రాహువు. వృశ్చికంలో రవి, బుధులు వృశ్చిక ధనుస్సులలో శుక్ర కుజులు. ధనుస్సులో కేతువు, మకరంలో శని. మీనంలో వక్రి గురువు. కుంభ, మీన, మేష వృషభాలలో చంద్రుడు

మేషం

(అశ్విని; భరణి, కృత్తిక, 1)

మీరు తినే ఆలోచనలు, నడతకు సంబంధముండదు. గాలిమేడలు కడతారు. చివరికి విసుగుపుట్టి ఊరుకుంటారు ఎవరితోను మాట్లాడాలని ఉండదు. ఏకాంత వాసం కోరుతారు. దైవచింతన వైరాగ్యం పెరుగుతుంది. గర్భశోకం మందు నలత చేస్తుంది. మీరు ఒకరి వ్యవహారాలలో కలుగ చేసుకోకపోయిన మిమ్ము లను భయటకు లాగడానికి కొందరు ఆలోచిస్తారు. బంధువులనుండి అశుభ వార్తలు వింటారు. విద్యా వ్యాసంగాలకు ఆటంకాలు వచ్చును. అధికారులను చూచే ప్రవృత్తి ప్రస్తుతంలో పెట్టుకోండి. వృత్తి వ్యాపారాలలో శ్రమపడడమేకాని, ఫలితం తృప్తిగా ఉండదు. వస్తునష్టం. ధనవ్యయం కల్గుతుంది కుటుంబ విషయాలుకూడా అశాంతి కల్గించును, కుజునికి జపశాంతులు చేయించుకుంటే కొంత మేలుకలుతుంది ఉద్యోగం జాగ్రత్తగా చేసుకోవాలి. వార ప్రారంభంలో కొద్ది వంతోపము వుంటుంది.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి మృగశిర 1,2)

స్త్రీరాశికి సంబంధించిన లాభాదేవీలు, ప్రిశ్రార్జితమునకుసంబంధించిన నిర్ణయాలకు గ్రహబలం బాగుంది. ధైర్యంతో ముందుకు పోగల్గుతారు. సంఘ రాజకీయాలలో సాయకత్వం వహించే ప్రయత్నాలు చేస్తారు. అందుకు కార్యకర్తల మద్దతు ఉంటుంది. విద్యావ్యాసంగాలలో ఆసక్తి పెరుగుతుంది. మీతో పది మంది అనుచరులుంటారు. పాడి పంటలు తృప్తిగా ఉంటాయి. అధికారుల ఆదరాభిమానాలు పొందుతారు. యంత్రములు, వాహనములవల్ల లాభిస్తుంది వార ప్రారంభంలో ఒక ముఖ్యమైన కార్యం పూర్తి అవుతుంది. ధనవ్యయం ఎక్కువగా ఉన్నా సమయానుకూలంగా డబ్బు చేతికందుతూ ఉంటుంది. దాని వాయి. పేరు ప్రతిష్ఠలకు దాన ధర్మాలు చేస్తారు. శుభకార్యాలోచనలు సుముఖంగా కలసి వస్తాయి. వారాంత మందు ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోండి.

మిథునం

(మృగశిర 3,4 ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

మీ ప్రయత్నాలు జయప్రదంగా సాగుతాయి. వ్యవహారాలలో పట్టుదల పెరుగుతుంది శత్రువులను తలఎత్తకుండా చేయగల్గుతారు విద్యా వ్యాసంగాలలోను, గ్రంథ రచనలలోను ఆసక్తి పెరుగుతుంది సన్మానగౌరవ, లభిస్తుంది. దాయాదులతోను, భాగస్వామ్యులతోను మనస్పర్థలు రావచ్చు, ఆదాయం పెరిగే అవకాశాలు కన్పించవు ఖర్చులు తగ్గించలేరు. మీ మాటకు పెద్దలు గౌరవిస్తారు, పుణ్యక్షేత్ర దర్శనమునకు ప్రయాణాలు చేస్తారు. ఇరుగు పొరుగు వారి కష్టసుఖాలలో పాల్గొంటారు. వారి కొరకు శరీర శ్రమ కాకుండా అవసరమైన ధన సహాయంకూడా చేస్తారు. అధికారుల మన్ననలు పొందుతారు. సంఘ, సమావేశాలలో పాల్గొని చర్చలు జరుపుతారు. కుటుంబంలో శుభకార్యం గురించిన ఆలోచనలు చేస్తారు. వృత్తి వ్యాపారాలు రాబడి మాత ఎలాఉన్నా ఖర్చులుబడి మాత్రం జాగుంటుంది. ఉద్యోగం చక్కగా సమర్థించుకుంటారు.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

శరీర అనారోగ్యం, బలహీనతవల్ల దైనందినక కార్యకలాపాలలో పాలు మాలిక పర్యవసిస్తుంది. దైవప్రపత్తివల్ల మీ తోడునీడగా మీ పనులు చేసిపెట్టే సహాయులు, దొరుకుతారు. నౌకర్లను పెంచుతారు ఖర్చులను ఏదోవిధంగా సర్దుకుంటారు కాని అనవసరపు ఖర్చులు తగ్గించే మార్గం ఆలోచించండి శాస్త్ర విజ్ఞాన అభివృద్ధి సాధించ కల్గుతారు. గ్రంథపఠన, అచ్చువేయించే పనులు పూర్తి చేస్తారు. వారాంతమందు ప్రయాణాలు చేస్తారు. వ్యవసాయపు పనుల తృప్తిగా సాగుతాయి. కుటుంబ విషయాలలో కొద్దిగా విసుగుదల చెందుతారు. ఎవరు ఏమన్నా నిదానించడం మంచిది. కంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి సాక్షి సంతకాలు, హామీలుండడం ప్రస్తుతంలో తగదు బంధుమిత్రుల శాంతి ఎక్కువగా ఉంటుంది వృత్తి వ్యాపారాలలో స్థిమితం ఏర్పడుతుంది. ఉద్యోగం మర్యాదగా సదిచిపోతుంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీకు శని అనుకూలుడు. అందువల్ల వివాదాలలో జయం పొందుతారు కోర్టు కచ్చేరీ వ్యవహారాలు అనుకూలించును. ఇతరులు మీ స్వంత విషయాలలో కలుగ చేసుకోవడంవల్ల అప్పుడప్పుడు చిరాకు పడతారు మాటలలో తొందరపాటు పనికిరాదు. బంధువులవల్ల నష్టపడే అవకాశాలున్నవి. అందువల్ల ఎవరి బాధ్యతలు వైన కెటుకోకుండా స్వంత పనులు చూచుకొనుట మంచిది. నూతన కాంట్రాక్టు పనులు సంపాదించుకుంటారు అధికారుల సహాయముంటుంది. ఆరోగ్య లోగడ కంటే బాగుంటుంది. ఖర్చులకు తాత్కాలికముగా అప్పులు చేయవలసి ఉంటుంది సాంకేతిక విద్య, గుణము అభివృద్ధి పాధించకల్గుతారు. కమీషన్ బేరాలు తృప్తిగా సాగుతవి వార ప్రారంభంలో బంధులలోను సమావేశాలలోను పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో శ్రమకు తగిన ఫలితం పొందుతారు 80వ సంతోషవార్త అందుతాయి.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2)

మీరు దైనందిన కార్యక్రమాలను ఉత్సాహంగా పూర్తి చేయకల్గుతారు దూర బంధువులనుండి ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలు తప్పవలసి ఉంటుంది, ఎదుటివారికి చనువు ఇవ్వకుండా జెట్టుగా మాట్లాడి పనులు జరిపించుకుంటారు. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుటకు నౌకర్లను పెంచుతారు. నూతన ప్రయత్నాలకు అవకాశాలు కన్పించును. సంఘ రాజకీయాలలో పదవులు సంపాదించుటకు గ్రహబలం అనుకూలంగా ఉంది స్థిరాస్తి, ఇళ్లకిరాయిలవల్ల లాభపడతారు. పెజ్జన సాంగత్యం. సాటివారిలో గౌరవం లభిస్తుంది. మీకు కావలసిన ఆస్తులకు అభివృద్ధి కల్గుతుంది. కుటుంబంలో లోగడ ఉన్న చికాకులు తొలగి ఆనందం కలుగుతుంది ఆర్థిక ఇబ్బందులుండవు. అనవసరపు ఖర్చులు చేస్తారు వృత్తి వ్యాపారాలు యథాతథంగా సాగిపోతాయి. ఉద్యోగ బాధ్యతలు పెరుగును.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

ఏది తలపెట్టినా ఏవని చేసినా పేరు ప్రతిష్ఠలకు ప్రాధాన్యత ఇస్తారు. స్వంత పనులతోబాటు ఇతరులకు సహాయపడే వ్యవహారాలయందు శ్రద్ధ ఎక్కువ తీసుకుంటారు. పలుకుబడికల వ్యక్తులతో సంప్రతింపులు జరుపుతారు. ఇన్సూరెన్సు, కమీషన్ బేరాలు లాభించును. కాంట్రాక్టు పనులు సంపాదిస్తారు. ఆలోచనలు ఎక్కువగా చేయడంవల్ల ఉష్ణాధిక్యం చేయవచ్చు బంధుమిత్రుల శుభ సంతోష కార్యాలలో పాలుగా కేటుకుంటారు. బయటనుండి రావలసిన డబ్బును గురించి నిష్ఠురంగా మాట్లాడవలసి ఉంటుంది. ఖర్చులు పెరుగును. కుటుంబంలో ఒకరినొకరు అర్థం చేసుకొని ఆనందంగా గడుపుకుంటారు. అప్పులు ఇచ్చుకుంటారు. పాడి పంటలు తృప్తిగా ఉండును. విద్యా వ్యాసంగాలలో అభివృద్ధి సాధించ కల్గుతారు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగిపోతాయి. ఉద్యోగంలో లాభ సూచనలున్నవి.

వృశ్చికం

(విశాఖ 4, అనురాధ జేష్ఠ)

మీరు శాలాన్ని గ్రహించి మీ మాటాన్ని మీరు కాలక్షేపం చేసుకుంటున్నా కొందరువ్యక్తులు ఉండనీయరు మీ వలపోలు తీసుకున్నట్లు నటిస్తూ మీ చేత పనులు చేయించుకుంటారు. వారి అవసరం తీరడంతో వారి దోవను వారు తప్పుకుంటూ నిందలు వేస్తారు. సాధ్యమైనంతవరకు సాంఘిక రాజకీయాలలో జోక్యం కలుగచేసుకోకుండా ఉండడం మంచిది స్వంత పనులు శ్రద్ధగా చేసుకుంటారు. ఆదాయవృద్ధి కృషి ఫలిస్తుంది మామూలు ఆదాయంకాకుండా ఇతర విధమైన సంపాదనకు అవకాశాలు కన్పించును. పెట్టుబడులు పెంచుతారు. కాంట్రాక్టు పనులయందు ఉత్సాహం పెరుగుతుంది. ప్రయాణాలు సాగవు. మనసులో ఉన్న ఆలోచనలు ఇతరులకు తెలియనీయకండి. ప్రతిది గుట్టుగా ఉంచుకోవడం మంచిది. కుటుంబ ఆనందం పొందుతారు, వృత్తి వ్యాపారాలు అంచనా ప్రకారం సాగుతవి. ఉద్యోగంలో పైమెట్టుకు పోయే కృషి చేస్తారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీరు ముఖ్యంగా ఆరోగ్యవిషయంలో జాగ్రత్త తీసుకోండి, సాధ్యమైనంతవరకు, బంధుమిత్రుల గృహాలలో భోజన ఫలహారాలు చేయడం మంచిది కాదు. మీతో తిరిగేవారే మీకు శత్రువులవుతారు ఆదాయం మామూలుగా ఉంటుంది. ఋణాలు ఇవ్వడం అలవాటు పెట్టుకోకండి. అంత్య నిష్ఠూర్యం కంటే ఆది నిష్ఠూర్యం మేలు, అప్పులిచ్చిన డబ్బు తిరిగి చేతికిరాదు. వ్యవసాయపు పనులు అనుకూలంగా సాగుతవి. ప్రయాణాలు చేయడం మంచిదికాదు నిందలు రాకుండా జాగ్రత్త పడండి పిల్లలను గురించిన ఆందోళన కల్గుతుంది స్కెల్యులేషన్ వంటి ఆశలకు సమయం కాదు కోర్టు కచ్చేరీలలో సాక్ష్యం ఇవ్వవలసి ఉంటుంది ఒక స్నేహితుని కాపాడడానికి ఇష్టంలేకపోయినా అబద్ధంచెప్పవలసి ఉంటుంది. పై అధికారుల చిక్కులలో మీరు ఇరుక్కోకుండా జాగ్రత్త పడండి. వ్యాపారంలో పోటీలు ఎదుర్కొనవలసి ఉంటుంది. ఉద్యోగంలో సహోదరులను నమ్మి రహస్యపు కాగితాలు చూపించకండి.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

పనులు జరుగుతూ ఉన్నా ఇతరులు మిమ్ములను గురించి ఏమనుకుంటున్నారో అన్న అనుమానాలు పడుతూ ఉంటారు. దైవచింతన పెరుగుతుంది. వైరాగ్యం విసుగుదల కల్గుతూ ఉంటుంది ఎదుటివారి మాటను కాదనలేక మీకు సంబంధంలేని పనులలో కలుగచేసుకోవలసి ఉంటుంది శ్రమ త్రిప్పట ఎక్కువగా ఉంటుంది. బంధుమిత్రులను తృప్తి పరచడానికి దండుగ ఖర్చులు చేస్తారు కుటుంబ ఖర్చులకు చేతిలో డబ్బుచాలదని బాధపడతారు. ఏది అవసరమో ఏది అనవసరమో ఆలోచించు. వ్యవహార సమస్యలు మధ్యవర్తుల సహాయంతో రాజీ మార్గానికి వచ్చును. సాంకేతిక, విద్యయందు ఆసక్తి పెరుగుతుంది మీ అశ్రద్ధవల్ల కుటుంబంలో వారివల్ల నిష్ఠూర్యాలు వస్తాయి. అధికారులను మంచిచేసుకుని ఉపకారాలు పొందుతారు, వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగిపోవును. ఉద్యోగ సమస్యలు తీరిపోవును.

కుంభం

(ధనిష్ఠ 3,4 శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

మీ పనుల నిర్వహణ జరుగుతూ గౌరవంగా ఉన్నా. కారణ లేని అనుమానాలతో మనసు పాడుచేసుకుంటారు ఆస్తుల ప్రోత్సాహంతో మీలో దాగి ఉన్న శక్తి తెలుసుకుంటారు. ఇంజనీరింగు, పోలీసుశాఖకు సంబంధించిన వారికి ప్రమోషన్లు, అభివృద్ధి కన్పిస్తుంది. గృహ భూవనతుల అభివృద్ధికి గ్రహబలం బాగుంది వ్యవసాయపు పనులు చురుకుగా సాగుతవి. శాంట్రాక్టు పనులకు అధికారుల సహాయముంటుంది. మాట చమత్కారంతో కావలసిన పనులు చెరనేర్చుకుంటారు. మీ అవసరాలకు డబ్బు అమరుతుంది. ఇతరులకు సహాయం చేయకల్గుతారు. సంఘ సమావేశాలలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబంలో ఆనందం ఉంటుంది. తోటివారి జనకులు అమరుతవి. ఆకస్మాత్తుగా భాగ్యవర్గ బంధువుల కాక ఆశ్చర్యం కల్గించును, వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును. ఉద్యోగంలో గౌరవంతోపాటు, అనుకొని పనులు జరిపించును.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

వార ప్రారంభంలో కొద్ది శ్రమ, కాళ్ళాయాస్యంకనిపించినా, అది క్రమంగా సర్దుకుని చివరకు అనుకూల మార్గానికి వచ్చును. దానితో ఉత్సాహం, జీవితంలో నిలకడ కల్గుతుందనే నమ్మకం కల్గుతుంది. కోర్టు కచ్చేరీ వివాదాలలో దైర్యంతో ఎదుటివారిని లొంగతీయ కల్గుతారు. మీ ప్రతిపాదనలు మనసు మార్చుకుని అభివృద్ధికానికి వస్తారు. పుణ్యక్షేత్ర దర్శనాలు జరుగుతాయి. సత్సంగ సాంగత్యం లభిస్తుంది. వకీళ్లకు, విద్యుత్శాఖయందు సంబంధము కలవారికి క్షేత్రమైన అనుకూలతలుకల్గు అవకాశాలు కన్పించును. పాడిపంటలు అభివృద్ధిగా ఉంటాయి. ఆదాయం స్వల్పంగా ఖర్చులు విపరీతంగా పెరుగుతాయి. మీరు ఇవ్వవలసిన వారివల్ల బాధలుండవు. ఆరోగ్యాలు బాగుంటాయి. ప్రయాణాలు సాగవు. అధికారులు మీ మాటను గౌరవిస్తారు. వృత్తి వ్యాపారాలలో శక్తివంచన లేకుండా కృషి చేస్తారు. ఉద్యోగంలో ఆశలు కల్పించేవారుంటారు.

మీ ప్రశ్నకు జవాబు

కో. రు. (చిలకలగుడ) మీరు పుట్టినది శాద్రమానశ్రీ వికృతి సంవత్సర ఫాల్గుణ మాఘ శుద్ధ పాడ్యమి (జనన కాల విదియ) గురువారం ఉత్తరాభాద్ర నక్షత్రం ద్వితియపాదం.

సూ. న. రా. (పెద్దలజ్మాపురం) శ్రమపడి మెడిసన్‌లో సీటు సంపాదిస్తారు.

గ.స్టా.కృ.భా.రా (వైరా) మీ వివాహముకు అభ్యంతరములు కల్గును.

ఎ.సి.నా మూ (గుమ్మడాపురం) కొంచెం ఆలస్యంగా ప్రాప్తమవుతుంది

కొ.నా(కొత్తాపల్లి) 1965 లో స్థిరమైన ఉద్యోగం తరువాత వివాహం జరుగుతుంది.

పూ.వం.రా(తాండూరు)మీ 22వయసులో పెర్మనెంటు ఉద్యోగం లభిస్తుంది.

వా.మీ.మ.హు(పుల్లిబావిడి) మీరు అప్పు ఇచ్చిన సైకం జనవరిలో చేతికందుతుంది 1965 లో స్వంత వ్యాపారం మొదలు.

వా.వి.పూ.చం.రా (తూములూరు) వ్యాపారంలో లాభిస్తుంది. కాని ప్రారంభించుటకు ఇంకా కొంత కాలము పడుతుంది.

డా. వ.ల.రా (బందరు) ఫిబ్రవరి నుండి మీ ప్రాప్తిను అభివృద్ధి చెంది ఆనందం పొందుతారు.

సూకు (సీతాఫల్ మండి) మూడు మాసములలో సంతోష సూచనలు కన్పించును. అభరు సంతోషం మొగ సంతోషం.

శ్రీ.వె సీ (ఇల్లింద) ఉద్యోగ ప్రయత్నం ఫిబ్రవరి లోపల ఫలించును ప్రేమ కలహం ఫలించదు.

బ.సీ.రా.రె(రైతు నగరం) మీకు 1966 నుంచి మంచిరోజులు ప్రారంభమవుతాయి.

గం.రా.కి రా (ఆరెగూడెం)మీకు మాఘ మాసము నాటికి పూర్తి ఆరోగ్యం లభిస్తుంది.

చె.వెం.సు (గుంటూరు) ప్రమోషన్ 29 వయసులో లభిస్తుంది.ఫిబ్రవరికి కొంత వరకు ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయి.

బొ.వెం.కృ.మో.రా (సమ్మనగిరిపేట) మీ అదృష్ట సంఖ్య 5 టిక్కట్టు నెంబరు మొత్తముకూడితే అయిదు వచ్చేటట్టు చూడండి, కాని మీ శ్రమ వృథా అని కనపడుతోంది.

కా. పా. సా. రా (మలకపేట కాలనీ) పరీక్షయందు జయముకల్గుతుంది. 34 లో ప్రమోషన్, స్థానచలనం కల్గుతుంది. 35 లో స్వగృహం.

వి. వై. రా (హైదరాబాదు) పైచదువు సాగుతుంది. 1965 లో వివాహంతో పాటు ప్రమోషన్.

నిం వీ.భ (పత్తికొండ)మార్చినాటికి మీకు న్యాయము చేకూరుతుంది.

కె.రుమాళ్లు (నరూరు నగరం) ఆయుస్సు 67 సం॥ రము. విద్య సామాన్యంగా ఉంటుంది. గవర్నమెంటు నౌకరి.

జానకిపతి (నరూరు నగరం) ఆయుర్దాయం 71సంవత్సరాలు.గొప్పవిద్యవచ్చును విద్యా శాఖలో ఉద్యోగం. రాజయోగములున్నవి.

గంగాధరరావు (నరూరునగరం) ఆయుర్దాయం, 75 సం॥లు. రాజకీయములకు 1965 కాగుంది. గెలుపు పొందుతారు.

సమాబాయి (సరూరునగరం) విద్య సామాన్యం భర్త ఇంజనీరింగుకు సంబంధించి ఉండును. 19 వయస్సులో వివాహం.

పం.రా (కోహిర్) వివాహం 24 వయసులో.ఉద్యోగం నాల్గు మాసములలో దొరుకును.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబుయిచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును

పూర్తి పేరు	....	....	....	....	....
ప్రశ్న	....	....	....	....	....
పుట్టిన స్థలము పేరు	....	....	....	....	....
సమయము	....	....	....	....	....
పుట్టిన తేది	....	....	....	....	....
విలాసము	....	....	....	....	....

"సమస్యా పూరణ పురాణం"

మన దేశంలో చాలా సమస్యలలాగే భాషా సమస్యకూడా చాలా జిడ్డు సమస్య. ఇది రెండు మూడు దృక్కోణాలలో మిను మిక్కిలి ప్రధానమైంది. మొదటిది జాతీయ సమైక్యత. జాతీయ సమైక్యత అనేది నినాదాలతో సాధింపబడేది కాదు. దానిలో భాషా సమస్య కూడా చిక్కుకోవడం మన దేశం యొక్క దురదృష్టమనే అనుకోవాలి. మన దేశంలో సమస్యగా తయారైన ప్రతి విషయానికి రాజకీయవాదులే కారణమని అనుకోవాల్సి రావడం దౌర్భాగ్యమైనాయథార్థం. జాతి క్షేమానికి విపత్కరమైన అంశాలైనా సరే వాటిని ఉపయోగించుకొని వాళ్ళ మార్గాల దూరాలను తగ్గించుకోడానికి వాళ్ళు-వెనుదీయడం లేదు. ఇతర దేశాలలో సిద్ధాంతాలూ పాలసీలు రాజకీయాల ప్రాణమైయుండగా, మన దేశంలో రాజకీయాలకు "దగ్గరిదారులే" అవి జాతి క్షేమానికి ఎంత బలిపీఠాలైనా సరే. ఆయువు పట్టు అవుతున్నాయి అన్ని విషయాలలో, సంగ్రహంగామన దేశంలో రాజకీయాలంటే-శ్రుతిమించిన స్వార్థం. పరాకాష్ఠనందుకొన్న పరద్వేషం, ఆత్మవంచన మొదలాసాలా ఎత్తులూ, ఈ రాజకీయాలకు గురికాని రంగమే లేదు. ప్రతి కుటుంబంలో భార్యాభర్తల మధ్య రాజకీయాలూ. మిత్రుల మధ్య, మత స్వాముల మధ్య, సాహిత్యంలో, కవిత్వంలో, సంగీతంలో, ఎక్కడ చూచినా రాజకీయాల మౌసల పర్వమే ఎక్కడ చూచినా "వారు మారుగురు, మేము ఐదుగురమే", ఇద్దరు ఒక మతానికో కులానికో సంబంధించిన వాళ్ళంటే వేరే మతానికీ కులానికీ సంబంధించిన వానికి నష్టం కల్గిస్తారు కాని మళ్ళీ వాళ్ళల్లో వాళ్ళు కూడ ఏకమత్యంగా ఉండలేరు.

కాఫీ పొడ్డు మొదలు కొనికర్మయోగం వరకూ మనదేశం రాజకీయుడు మాట్లాడ (లేని అంశమే ఉండదు. ఇతర దేశాలలో రాజకీయవాదులు ప్రతిపజాలవారు కూడా కొన్నిరంగాలు నిర్దిష్టంగా పర్యరుచుకొని, ఆ విషయంలో నిపుణులౌతారు. ఒకరి రంగంలో మరొకరు మాట్లాడరు. వారి వారి రంగంలో మాత్రం పేర్కొన దగిన ప్రామాణికులౌతారు. మన దేశంలో రాజకీయవాదులేని విభాగమే లేదు. దేవాదాయ శాఖామంత్రి, సంస్కృతి మంత్రి, రక్షణ మంత్రి, మిత్రరాజ్య వర్తినిధి, పరిశ్రమల మంత్రి, ఆర్థికమంత్రి హోంమంత్రి, రైల్వేమంత్రి, ఎలక్ట్రిక్ గిల్టుజైర్డన్ ఎవరు ఏదయినా కావచ్చు. విశ్వవిద్యాలయ, ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లను, సాహిత్య సంగీత విద్వాంసులను సమావేశ పరిచి అప్పుడప్పుడు వాళ్ళకు పాఠాలను చెప్పడం చూడ (విన) ముచ్చటగా ఉంటుంది.

అలాగ జాతీయైక్యతకే ప్రమాదంగా పరిణమించిన భాషా సమస్యకూడా కుల మతాది సమస్యలతోపాటు రాజకీయవాదులు సృష్టించిందే, వాళ్ళు అనుగ్రహించిందే అని స్పష్టంగా చెప్పుకొవచ్చు. దీన్ని మనం రాజకీయ చైతన్యంగా భావించుకొని తృప్తి పడుతున్నాం. ఈ భాషా వైవిధ్యం మన దేశంలో అనాది నుండీ వస్తున్నదే ప్రజలలో ఐక్యమత్యానికి భాషావైవిధ్యం ప్రమాదకరమైనట్లు చరిత్రలో మన దేశంలో ఎన్నడూ లేదు, ఆ వ్యాయమేమంటే ఆ చరిత్రలో ఆ పాతకాలంలో కూడా మనమివ్వడు దీన్ని అన్వయించుకొని ఇప్పుడు ఇతర భాషల వారిని ద్వేషిస్తున్నాం. పూర్వం తమిళ గాయకుడు కర్నాట సంగీతంలో తెలుగు పాటను హాయిగా పాడుకొనేవాడు ఇప్పుడు మనం వాణ్ణి పట్టుకొని లేని "మీ శాత మా భాషలో పాడినాడు చూచావా మా దెబ్బ" అంటున్నాం. అదేదో "మా దెబ్బ" ఐనట్లు. మళ్ళీ కర్నాట సంగీతం ఊపెత్తం మనకుపయోగించేత వరకే పేర్కొనాలి కదా!

మా శాతను మీ శాత గొప్పవాడను కొని చేశాడట పూజ! అయితే నివునన్ను తిట్టడం దేనికి? వాళ్లో ఏమన్నా గొప్ప తనముంటే, నీకు బుద్ధివుడితే పూజించు లేకపోతే మానేయి నీ మనస్తృప్తిగా నీ కెలా బ్రతకాలని ఉంటే, అలాగే మనస్తృప్తిగా నాకు బ్రతకాలని ఉంటుంది. ఇతరుల వ్యక్తిగత విషయాలలో జోక్యం దేనికి? పైగా వారి తప్పు పుకలను రంగంలోకి లాగడం దేనికి?

చరిత్రలో నిజంగా జరిగిందో లేదో కాని కేవలం ఊహించుకొన్న చరిత్రలో నడుస్తున్న చరిత్రను (డి ఎమ్. కె.వాళ్ళ లాగ) మలచుకొని చిక్కులపాలుకావడం, మానవుని యొక్క, సుఖంగా ఉండడానికి ఇష్టంలేని మనస్తత్వాన్నే సూచిస్తుంది. ఈ భాషావైవిధ్యం వల్లకూడా ద్వేషాన్ని పెంచుకో చూడడమనేది కేవలం భాషా వైవిధ్యంలో ద్వేష బీజాలుండడం వల్లకాదు, ఎట్లైనా ద్వేషించాలి అనే మనస్తత్వానికి అవసరమైన, ప్రతి అంశాన్ని ఊహించుకొని, కల్పించుకొని, ఉపయోగించుకోడం చేతనే ఈ విద్వేషరోగం కారణాలు తొలగిస్తే పోయేదికాదు. వాటిని తొలగిస్తే ఇంకా వేరే క్రొత్త కారణాలను కనిపెట్టారు, ఇదంతా మనం గర్వపడే, లేక హర్షించుకొనే "రాజకీయ చైతన్యం" అనే స్వప్న జగత్తువల్ల సృష్టింపబడిన గమనార్థం, ఆ "రాజకీయ చైతన్యం" అనేది తక్కువగా ఉండే మారుమూలకు గ్రామాలలో ప్రయోజనాలు తక్కువగా ఉండే చోట్లలో, అన్ని సుఖాలకు, కులాలకు, భాషలకూ సంబంధించిన వారు, సుఖంగా సహజీవనం సాగిస్తున్నారు. 50 సంవత్సరాల పూర్వం మనదేశంలో భాష, కులము, మతము, ద్వేషకారణాలై యుండలేదు. ఇకనైన రాజకీయ వాదులు తమ ప్రయోజనాలను "దగ్గరి దారులలో సాధించుకోవాలి" అనే లక్ష్య సాధన కోసం క్రొత్త సమస్యలను సృష్టించడం మానుకుంటే బాగుంటుంది, ఒకే భాషకు కులానికి, మతానికి చెందిన వారైనా సరే సుఖంగా జీవించ లేకుంటున్నారు. కనుకనే, రాజకీయాలకు, ద్వేషాలకు పైవి ఏవీ కారణాలు కావని నమ్మవచ్చు.

నేటి మానవుడు సాలెపురుగువలె తన చుట్టూ తనకు తానే బోలెడన్ని సమస్యల సాలె గూడులల్లుకొని, తానే చిక్కుల పాలవుతున్నాడు. పైగా "నేనేం పశువునా! దూడూ లవన్నలా బ్రతకడానికి? నేను సమస్యలను సృష్టిస్తాను—ఒకరిని చిక్కులపాలుచేయడానికి, నేను చిక్కులపాలైనా సరే" అని పశువుకంటె తనగొప్పతనాన్ని కీడు సమస్యా సృష్టిని చిహ్నంగా భావించుకొని,మానవోన్నతినిఅనుభవిస్తున్నాడు, ఇంతవరకు మానవుని చరిత్ర ప్రవాహము ఒక తెన్నుగ ప్రవహించింది. ఇప్పుడు దాని గతి మార్చుకొన్నది. ఇప్పుడు కూడా వైజ్ఞానిక దృక్పథము వలంబించటంలే పశువుకంటే తనగొప్పతనాన్ని వాదించుకో జాలడు. మనమే కొన్ని సమస్యలను సృష్టించుకొని వాటిని పరిష్కరిస్తూ కూర్చొని, "మనం గూడా ఊరకలేము, చాలానమస్యలను పరిష్కరించుకొంటున్నాం" అనే తృప్తి పడుతున్నాము. మానవుడు నిజంగా పరిష్కరించ వలసిన సమస్యలు చాలా ఉన్నాయి. అవి ప్రకృతి సమస్యలు. వాటిని పరిష్కరించే ప్రయత్నం ఏ మానవుడు ఎంత చేసినా అందరికీ లాభ ముంటుంది. అందులో లాభపడవలసినంతే మనం సమస్యలను సృష్టించుకోడం మానాలి మొదట.

ఈ భాషా సమస్యలో రెండవది: మన మన మాతృ భాషలలో విద్య నభ్యసిస్తే పరాయి భాషలలో కంటె విద్య సమగ్రంగా సుఖంగా అబ్బుతుందనేది. ఇది సిద్ధాంతానికి బాగానే ఉంటుంది కాని నష్టపోయేది మనం. విజ్ఞానశాస్త్రాలలో, ప్రతి నిముషంలో మనం ఒక క్రొత్త ఆవిష్కరణ ప్రపంచంలో ఏదో ఒక మూలన నిరంతరం జరుగుతూనే ఉన్నది. ప్రస్తుతం దాని లాభం పొందవలెనంటే మనం మన మాతృ భాషలోనికి ఎంత ఎన్ని అనువాదాలు నిరంతరం చేస్తూ కూర్చోవాలి? వాళ్ళకు డబ్బూ, సౌకర్యాలూ, అనేక దేశాలలో ఇదివరకే వ్యాప్తి ఐ యుండడం మొదలగు ఎన్నో కారణాల వల్ల ఇంగ్లీషులో మాత్రం ప్రతి గ్రంథము యొక్క అనువాదమూ తక్షణం దొరుకుతుంది.

ఈ పాటికే అభాషలో అనంతమైన విజ్ఞానం దొరుకుతుంది. గోళ్ళులా కత్తిరించుకోవాలో ఇంగ్లీషులో ఒకపుస్తకం ఉంటుంది; గ్రహోత్తరయానం ఎలా చెయ్యాలో ఉంటుంది. అంగ్లాన్ని విడనాడుకుంటే మన చదువు సుఖంగాడుంటే ఉండవచ్చుకాని, చదువు మాత్రం ఉండదు. దానితోపాటు ఇంకా వైజ్ఞానికంగా అభ్యుదయం పొందిన రష్యా, జర్మనీ, జపాను, ఫ్రాన్సు మున్నగు దేశాల భాషలుకూడ మన యూనివర్సిటీలలో పీఠాలు పెట్టుకొని అభ్యసించడం అవసరం మనకు కావలసింది విజ్ఞాన లాభంకాని, సుఖంకాదు, సోమరితనం కాదు.

ఇకపోతే మూడవది:- మన వ్యక్తిత్వానికి మన భాషల్లో మనం చదువుకుంటే గొప్పవాళ్ళ మన్నట్లు ఇది తుచ్ఛమైన భావం మనభాషల్లో మనం చదువుకోవడానికిముందు ఆ భాషల్లోంచి మొదట దిగుమతి చేసుకోవాలి కదా. మన వాళ్ళకు మనమే మొక్కుకుంటే గొప్పతనం ఏముంది? మనం ఇతరుల భాషలు నేర్చుకొని, వాళ్ళ భాషల్లో మన భావాలంది స్తే మన గొప్పతనం ఇతరులకు తెలుస్తుంది. అల్లే ఇతర భాషల గ్రంథాలు మన భాషలలోను దింపుకుంటే తదితరులకు మనభాష చదువుకున్నా రాలగ్రంథాలు లభిస్తాయనే భావం కల్గుతుంది. అందుకోసమైనా ఇతర భాషలు నేర్చుకోవాల్సి వస్తుంది, అందులో ప్రాధాన్యం ఇంగ్లీషుకు ఎలాగు తప్పదు.

మనదేశంలో చతుర్దశ భాషలు, జాతీయభాషలు, ప్రధానభాషలు, అనుకున్నాం మన విద్వాంసులు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు తమ తమ మాతృ భాషలలో విద్య నేర్పడం ప్రారంభిస్తే మనదేశం చతుర్దశాధికారంతో వంచుచేశను చేదుకొంటుంది. అలాకాదు హిందీలో నేర్చుకొంటాంగదా అంటే మళ్ళీ సమస్య మొదటికే వస్తుంది, మాతృభాషానమస్యపుడు హిందీ ఐతే యేం? ఇంగ్లీషు ఐతే యేం?

మనలో అధిక సంఖ్యాకులైనా సుఖపడ్తారుకదా అనుకుంటే అది నిరుపయోగమైనవాదం. మన దేశంలో 45 కోట్ల ప్రజలున్నారు అందులో 15 కోట్ల మందికి హిందీ అర్థం కావచ్చుకాని అది 4 కోట్ల మందికలవాటు ఎక్కువ మందికి మాతృభాషకాదు. ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లలోని ప్రజలకు కూడ ప్రస్తుతరూపంలో ఉండే హిందీ అర్థమైతే కావొచ్చుకాని వాళ్ళ మాతృభాషకాదు ఆ ప్రాంతాలలో ఎన్నో ఉపభాషలు అవధీప్రజభాష, మున్నగునవి ఉన్నాయి ప్రజభాష